రేపటి నుంచి వరి కొనుగోలు


● పౌర సరఫరాల శాఖ డీఎం

5



30 మందే రెగ్యులర్ ఏఈఈలు

- విద్యుత్ శాఖను ఇన్‌చార్జిలే దిక్కు
- డీఈఈ స్థాయి అధికారులకు ఏఈఈ బాధ్యతలు
- సబ్ ఇంజనీర్లు, ఇన్‌చార్జులతో నెట్టుకొస్తున్న వైనం



● నగరంలోని డి-4 సెక్షన్‌కి రెగ్యులర్ ఏఈఈ లేక ఏడాదిన్నర కాలం కావస్తోంది. ఆ స్థానాన్ని కొన్నాళ్లు సబ్ ఇంజనీరింగ్, మరికొన్నాళ్లు మరో సెక్షన్ ఏఈఈకి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ఆ సబ్ డివిజన్ డీఈఈకి ఆ సెక్షన్ బాధ్యతలు అప్పగించారు. ఇలా సబ్ ఇంజనీర్, ఇన్‌చార్జ్ ఏఈఈలతో కాలం వెళ్లదీస్తున్నారు.

● అనంతపురం రూరల్ మండలం ఏఈఈగా పనిచేస్తున్న అధికారి ఇటీవల ప్రమోషన్‌పై జిల్లాలోని మరో ప్రాంతానికి డీఈఈగా వెళ్లిపోయారు. ఇది జరిగి పదిరోజులు కావస్తోంది. ఏఈఈల కొరత కారణంగా ఇంత వరకు మరో ఏఈఈని నియమించలేదు. దీంతో ఆ సబ్ డివిజన్ డీఈఈగా పనిచేస్తున్న అధికారికే అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇలా జిల్లాలోని చాలా ప్రాంతాల్లో సబ్ ఇంజనీర్లు, ఇన్‌చార్జు ఏఈఈలు లేదంటే ఆపై స్థాయి అధికారులతో కాలం వెల్లదీస్తున్నారు.

అనంతపురం రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): విద్యుత్తు శాఖను ఏఈఈల కొరత వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా సగానికిపైగా ఏఈఈ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. దీంతో పైస్థాయి అధికారులకు(డీఈఈలకు) పక్క మండలాలు, సెక్షన్లలో పనిచేస్తున్నా ఏఈఈలకు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో సంబంధిత అధికారులు పని భారంతో అల్లాడిపోతున్నారు. ప్రస్తుతం ఉన్న కనెక్షన్లు ఇతరత్ర వ్యవహారాలతో సంబంధిత అధికారులు సతమతం అవుతున్నారు. అలాంటి వారికి మరో మండలం, సెక్షన్లు కేటాయించడంతో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దీనికితోడు జిల్లాలో చాలా చోట్ల ఏఈఈల స్థానంలో సబ్ ఇంజనీర్లకు బాధ్యతలు అప్పగించారు. వీరి పరిస్థితి ఇదేవిధంగా ఉంటోంది. ఈ ప్రభావం కాస్త వినియోగదారుల సేవలపై పడుతోంది.

సేవలపై ప్రభావం..

జిల్లా వ్యాప్తంగా ఉన్న మూడు డివిజన్ల పరిధిలో 7,15,268 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో గృహకనెక్షన్లు 5.08లక్షలు, వాణిజ్యం 50,614, పరిశ్రమలు 8393 కనెక్షన్లు, వీధిలైట్లు, తాగునీటి సంబంధించి 13,633 కనెక్షన్లు, వ్యవసాయ కనెక్షన్లు 1,34,605ఉన్నాయి. వాస్తవానికి ఐదు వేల సర్వీసులకు ఒక ఏఈఈ ఉండాలి. ప్రస్తుతం ఒక్కో ఏఈఈ పదివేలకు పైగా సర్వీసులను పర్యవేక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఏఈఈ పోస్టులు ఖాళీగా ఉండటంతో రెండు మండలాలు, రెండు సెక్షన్లు ఒక్కరే చూస్తున్నారు. ఈ నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో వినియోగదారులకు సక్రమంగా సేవలు అందించడంలో సమస్యలు ఏర్పడుతున్నాయి. కనీసం కొత్త సర్వీసు కూడా సకాలంలో అందని పరిస్థితి. ట్రాన్స్‌ఫార్మర్స్ మార్పులు, లైన్ల మార్పు వంటి సమస్యల పరిష్కారానికి రోజులు వేచిచూడాల్సి వస్తోంది. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు, రైతులు సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

సగం ఖాళీలు

జిల్లా వ్యాప్తంగా వివిధ సెక్షన్లలో 61ఏఈఈ పోస్టులు ఉన్నాయి. ఇందులో సర్కిల్ ఆఫీస్‌తో పాటు ఎంఆర్‌టీ, అనంతపురం, గుత్తి, కళ్యాణదుర్గం డివిజన్‌లో మొత్తం 31 ఏఈఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆపరేషన్ సెక్షన్లలోనే 20కిపైగా ఖాళీ ఉన్నాయి. అనంతపురం డివిజన్‌లో డి-4, 5 సెక్షన్లు, శింగనమల, ఆత్మకూరు, రాప్తాడు, కూడేరు, అనంతపురం రూరల్, కళ్యాణదుర్గం డివిజన్‌లో కళ్యాణదుర్గం రూరల్, శెట్టూరు, కంబదూరు, కుందిర్పి, బ్రహ్మసముద్రం, రాయదుర్గం, ఉరవకొండ, గుత్తి డివిజన్‌లో గుత్తి, గుంతకల్లు డి-1సెక్షన్, వజ్రకరూరు, తాడిపత్రి డి-1సెక్షన్, తాడిపత్రి రూరల్, యాడికి, యల్లనూరు, పుట్లూరు ప్రాంతాల్లో ఏఈఈలు లేరు. వీరి స్థానంలో ఎక్కువ శాతం సబ్ ఇంజనీర్లకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించి పనులు చేయించుకుంటున్నారు. పది మందికి పైగా సబ్ ఇంజనీర్లు ఏఈఈలుగా పనులు చేస్తున్నారు. మిగిలిన స్థానాల్లో పక్క మండలాల ఏఈఈలతో పాటు సంబంధిత డీఈఈలకు అదనపు బాధ్యతలు అప్పగించారు.


విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయం

సమస్యలు తలెత్తకుండా చూస్తున్నాం



జిల్లాలో ఏఈఈ పోస్టులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమే. పోస్టుల భర్తీకి ప్రభుత్వం యత్నిస్తోంది. రెండు, మూడు నెలల్లో పోస్టుల భర్తీ చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం సబ్ ఇంజనీర్లు, ఇతరత్ర పక్క మండలాల ఏఈఈలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. పోస్టుల భర్తీ జరిగితే క్షేత్రస్థాయిలో మరింతగా వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలుంటుంది.

- శేషాద్రి శేఖర్, ఎస్ఈ, విద్యుత్ శాఖ



పన్నుల శాఖ కార్యాలయం

ఎన్నేళ్లీ శిక్ష..?

పన్నులశాఖలో ప్రమోషన్ల కోసం ఎదురుచూపు

- పదేళ్ల కిందట నకిలీ చలానాల బాగోతం
- కలకలం రేపిన రూ.కోటికి పైగా సొమ్ము వ్యవహారం
- ఒకరు సస్పెన్షన్, 11మందికి ఇంక్రిమెంట్లు కట్
- దశాబ్దం గడిచినా కొనసాగుతున్న పనిష్మెంట్
- ఉద్యోగోన్నతుల కోసం కోర్టుకెళ్లిన డీసీటీఓలు, ఏసీటీఓలు

అనంతపురం కలెక్టరేట్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పన్నుల శాఖలో పలువురు అధికారులు, ఉద్యోగులు ప్రమోషన్ల కోసం హైకోర్టు మెట్లెక్కారు. పన్నుల శాఖలో పదేళ్ల కిందట (2015లో) నకిలీ చలానాల బాగోతం కలకలం రేపింది. నకిలీ చలానాలతో రూ.కోటికి పైగా సొమ్ము తినేశారు. ఈ వ్యవహారం అప్పట్లో పెద్ద దుమారం రేపింది. అయితే ఈ బాగోతంలో తమకు సంబంధం లేకపోయినా చర్యలు తీసుకున్నారంటూ కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనుకూలంగా తీర్పు

నకిలీ చలానాల బాగోతాన్ని ఆ శాఖ ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణించారు. విచారణ చేపట్టడంతో పాటు అప్పట్లో వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కీలకంగా వ్యవహరించిన జూనియర్ అసిస్టెంట్ వినాయక్‌పై సస్పెన్షన్ వేటు

(మిగతా 4వ పేజీలో...)


కేజీబీవీ ఆవరణలోకి చేరిన చెరువునీరు

కేజీబీవీలోకి

బ్యాక్‌వాటర్

కణేకల్లు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ ఆవరణలోకి శ్రీచిక్కణ్ణేశ్వర చెరువు బ్యాక్ వాటర్ చేరుతుండటంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏడాది పాఠశాల ఆవరణలోకి నీరు వస్తుండటంతో హాస్టల్‌లోకి పాములు, ఇతర కీటకాలు, పురుగులు వస్తున్నట్లు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలోకి నీరు వచ్చిన విషయాన్ని ఎంపీడీఓ, కేజీబీవీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికారులు అక్కడికి చేరుకుని నీటిని పాఠశాల ఆవరణలోకి రాకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఇరిగేషన్ ఈఈ సురేంద్రనాథ్

15 నుంచి బీటీపీ కాలువలకు సాగునీరు

గుమ్మఘట్ట, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): బీటీ ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువల పరిధిలో ఆయకట్టుకు ఈ నెల 15 నుంచి సాగునీటిని విడుదల చేయనున్నట్లు ఇరిగేషన్ ఈఈ సురేంద్రనాథ్ పేర్కొన్నారు. బీటీపీ అతిథిగృహం వద్ద ప్రాజెక్ట్ చైర్మన్ కాలవ నాగరాజు అధ్యక్షతన కుడి, ఎడమ కాలువల ఆయకట్టు రైతుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ ఆయకట్టు రైతుల పంటలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాగునీటిని విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఎడమ కాలువ పరిధిలో ఒకటో డిస్ట్రిబ్యూటరీ నుంచి 9వ డిస్ట్రిబ్యూటరీ వరకు 3162 ఎకరాలకు, కుడి కాలువ పరిధిలోని ఆరు నుంచి చివరి ఆయకట్టు వరకు 1940 ఎకరాలకు సాగునీటిని విడుదల చేయాలని రైతుల కోరిక మేరకు తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీటీపీ సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు సుభాన్, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, గుమ్మఘట్ట మండల కన్వీనర్ కాలవ సన్నన్న, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ కన్వీనర్ గిరిమల్లప్ప, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్‌గౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, డీఈ గీతాలక్ష్మి, దామోదర్, తహసీల్దార్ రజాక్‌వలి, సుమతి, ఎంపీడీఓ జయరాములు రెండు మండలాలు చెందిన టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అనుకున్నట్లే

- సబ్జెక్టు టీచర్లు లేని స్కూళ్లకు వలంటీర్లు
- అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లపేరుతో జిల్లాకు 80పోస్టులు
- ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

5

ముగిసిన రైతన్నా... మీకోసం

- ఇంటింటి ప్రచారం పూర్తి
- నేడు రైతు సేవాకేంద్రాల్లో వర్క్‌షాప్‌లు
- వరుసగా మూడు సీజన్ల యాక్షన్ ప్లాన్ తయారీ

4

ఎట్టకేలకు..!

- రేపు డీడీఓ కార్యాలయం ప్రారంభం
- వర్చ్యువల్‌గా ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం

5

ఎఫ్ఎల్ఎన్ సర్వేలో వెనుకబడ్డాం

● 4లోగా పూర్తికావాలి.. ● పీటీఎంను నిర్లక్ష్యం చేయొద్దు ● ఎంఈఓలకు డీఈఓ ఆదేశాలు


ఎంఈఓలకు ఆదేశాలిస్తున్న డీఈఓ

అనంతపురంవిద్య, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక స్థాయిలో 1 నుంచి 5 తరగతుల విద్యార్థుల ప్రమాణాల గుర్తింపునకు చేపడుతున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేలో జిల్లా చివరి స్థానంలో ఉందనీ, వేగవంతం చేయాలని ఎంఈఓలకు డీఈఓ ప్రసాద్‌బాబు హెచ్చరించారు. జిల్లా కార్యాలయం నుంచి ఆయన మంగళవారం ఎంఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డీఈఓ మాట్లాడుతూ.. జిల్లాలో 57,018 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి, ప్రమాణాలు గుర్తించాల్సి ఉండగా.. వారంరోజులైనా 26,087 మందికే పూర్తి చేశారన్నారు. కూడేరు, రాయదుర్గం, గుమ్మఘట్ట, గుంతకల్లు, గుత్తి, కణేకల్లు, ఉరవకొండ తదితర మండలాల్లో చాలా వెనుకబడ్డారన్నారు. జిల్లాలో 32శాతమే సర్వే పూర్తయిందన్నారు. ఈనెల 4వ తేదీలోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 5వ తేదీన ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మెగా పీటీఎం నిర్వహించాలని ఆదేశించారు.

ఎట్టెట్టా..!



చిన్న పంచాయతీ. రోజూ 20 నుంచి 30 మంది కూలీలు.. ఉపాధి పనులకు హాజరవుతారు. అలాంటిది సోమవారం ఏకంగా 485 మంది పనులకు వచ్చినట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. అది.. జిల్లాలోనే అత్యధికం. దీంతో అధికారులు ముక్కున వేలేసుకున్నారు. ఇదెలా సాధ్యమైందన్న అనుమానం వచ్చింది. ఆరాతీశారు. వారు షాక్‌కు లోనయ్యారు. ఐదుగురు మాత్రమే కూలీలు పనులకు వచ్చినట్లు తేలింది. ఫీల్డ్ అసిస్టెంట్ ఏకంగా 485 మంది హాజరైనట్లు నమోదు చేశాడు. దీంతో ఆ అసామాన్యుడికి అధికారులు షోకాజ్ నోటీసు జారీచేశారు. యాడికి మండలం పుప్పాల గ్రామ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ చక్రధర్ నాయక్ నిర్వాకమిది.

- యాడికి, ఆంధ్రజ్యోతి

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

5

అనంతలో అన్వే ద్రావిడ్

కూచ్‌బెహర్ ట్రోఫీ మ్యాచ్‌లో రాహుల్ ద్రావిడ్ తనయుడు

ఎవరికీ ఇబ్బంది రానియ్యం

- ప్రజలతో చర్చించాకే రిజర్వాయర్ నిర్మాణం
- చంద్రబాబువల్లే తాగు, సాగునీరు
- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత


మంత్రికి వినతిపత్రం అందిస్తున్న స్థానికులు, సీపీఎం నాయకులు

సోమందేపల్లి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): గుడిపల్లి రిజర్వాయర్‌తో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రానీయబోమని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత మంగళవారం పేర్కొన్నారు. మండలంలోని గుడిపల్లి గ్రామంలో పాపిరెడ్డిపల్లి నుంచి తుంగోడు క్రాస్‌వరకు 7.5కి.మీ. మేర రూ.2.8కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, అధికారులతో కలిసి గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై చర్చిస్తామన్నారు. పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించిన అనంతరమే రిజర్వాయర్ నిర్మాణంపై ఓ నిర్ణయానికి వస్తామన్నారు. దీనిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సీఎం చంద్రబాబు కృషి వల్లే రాయలసీమ జిల్లాలకు తాగు, సాగునీరు అందుతోందన్నారు. పెనుకొండ నియోజకవర్గానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం వల్ల కియ, వాటి అనుబంధ సంస్థలు పెనుకొండ, హిందూపురం, మడకశిర ప్రాంతాలకు సాగు, తాగునీరు అందుతున్నాయని వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహకారంతో నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో సీసీరోడ్లు, డ్రైన్లు నిర్మించామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు తాము

(మిగతా 4వ పేజీలో...)

వైభవంగా శోభా యాత్ర

గుంతకల్లు టౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): హనుమద్ వ్రతాన్ని పురస్కరించుకుని కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం ఆధ్వర్యంలో మంగళవారం స్వామి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. బళ్లారి గేట్ సమీపంలోని అభయాంజనేయా స్వామి విగ్రహం వద్ద ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తిని అశ్వ రథంలో కొలువుదీర్చారు. ముందుగా అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఆంజనేయస్వామి ఉత్సవమూర్తికి ఆర్డీఓ శ్రీనివాస్, ఆలయ ఈఓ విజయరాజు, ధర్మకర్త సుగణమ్మ, టీడీపీ ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. మేళతాళాల మధ్య, చెక్కభజనలతో శోభాయాత్ర కొనసాగింది. యాత్ర పాతగుంతకల్లు, ఆర్టీసీ బస్టాండ్, మార్కెట్ రోడ్డు, కసాపురం రోడ్డుమీదుగా నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం వరకు కొనసాగింది. హనుమాన్ మాల ధరించిన భక్తులు కసాపురం చేరుకుని స్వామికి ఇరుముడులు సమర్పించారు.


అలంకరణలో స్వామి ఉత్సవ మూర్తి


శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు, ఆలయ అధికారులు,

మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలి

● రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ● రూ.32.48 కోట్ల మెగా చెక్కు పంపిణీ


మహిళా సంఘాల సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఆటో మొదలు విమానాలు నడిపే వరకూ మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'మన డబ్బులు-మన లెక్కలు' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. 639 స్వయం సహాయక సంఘాల్లోని 3,858 మంది సభ్యులకు వివిధ పథకాల ద్వారా వచ్చిన రూ.32.48 కోట్ల రుణాల మెగా చెక్కును ఆమె అందజేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జండర్ రీసోర్స్ సెంటర్‌ను ప్రారంభించారు. మహిళలు ఈ స్థాయిలో బయటకు రావడానికి ఎన్టీఆర్ బీజం కారణమని అన్నారు. ఆ తరువాత అంతటి ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని అన్నారు. రుణాలను కొందరు స్వార్థానికి వాడుకుని మోసం చేస్తున్నారని అన్నారు. సీకేపల్లి మండలంలో రూ.36 లక్షలు, ఆకుతోటపల్లిలో రూ.32 లక్షలు బ్యాంకులకు చెల్లించలేదని అన్నారు. సభ్యులు మోసపోకుండా యానిమేటర్లు, గ్రూపు లీడర్ల బాధ్యత వహించాలని సూచించారు. అనంతరం అన్న క్యాంటిన్ పనులను పరిశీలించారు.

సైన్స్ ఆఫీసర్... అవుట్

● విధుల నుంచి తప్పుకుంటున్నట్లు లేఖ ●డీఈఓ ఆమోదం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురం విద్య, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): సైన్స్‌సెంటర్ సందర్శనకు విద్యార్థులను రప్పించడంలో అధికారుల నిర్లక్ష్యంపై 'కలెక్టర్ ఆదేశాలు తూచ్..' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' మంగళవారం ప్రచురించిన కథనం విద్యాశాఖ వర్గాల్లో కలకలం రేపింది. జిల్లా సైన్స్ ఆఫీసర్ విధుల నుంచి బాలమురళి తప్పుకున్నారు. బెళుగుప్ప మండలం దుద్దేకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉంటూ సైన్స్ ఆఫీసర్‌గా బాలమురళి వైసీపీ హయాం నుంచి కొనసాగుతున్నారు. ఆయన బడికి వెళ్తూనే సైన్స్ ఆఫీసర్ విధులు నిర్వర్తించాల్సి ఉంది. సైన్స్ ఆఫీసర్ డ్యూటీ పేరుతో ఎక్కువ రోజులు ఆయన పాఠశాలకు వెళ్లట్లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. పైగా ఆయన వ్యవహారశైలిపైనా విమర్శలున్నాయి. కలెక్టర్ రోజుకు 300మంది విద్యార్థులను సైన్స్‌సెంటర్ సందర్శనకు రప్పించాలని ఆదేశాలిచ్చినా.. బేఖాతరు చేయడంపై ఉన్నతాధికారులు ఆరాతీసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సైన్స్ ఆఫీసర్ బాధ్యతలు తనకొద్దనీ, పాఠశాలకు వెళ్తానని డీఈఓ ప్రసాద్‌బాబును కలిపి బాలమురళి మంగళవారం వినతి పత్రం అందజేశారు. అందుకు డీఈఓ సైతం ఆమోదం తెలిపారు. దీనిపై డీఈఓను అడగ్గా.. సైన్స్ ఆఫీసర్ బాధ్యతలు వద్దని లేఖ ఇచ్చారనీ, దానిని ఆమోదించామన్నారు.

ఘనంగా గంధంపూజ


చాదర్ తీసుకువెళుతున్న మంత్రి సవిత, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

5

ఎవరికీ ఇబ్బంది రానియ్యం

(3వ పేజీ తరువాయి)

సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం

గుడిపల్లి సజ్జగంట రంగనాథస్వామి ఆలయాభివృద్ధికి తనవంతు సహకరిస్తానని మంత్రి సవిత పేర్కొన్నారు. బీటీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఆమె స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఆలయాభివృద్ధికి సంబంధించి పలు అంశాలను వివరిస్తూ మంత్రికి వినతిపత్రాన్ని అందించారు.

ఆలయం, గ్రామం ఎక్కడికీ పోవు

రిజర్వాయర్‌ను నిర్మించి తమకు అన్యాయం చేయవద్దని గుడిపల్లి ప్రజలు మంత్రిని వేడుకున్నారు. ఇదే విషయమై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానికులు మంత్రికి వినతిపత్రాన్ని అందించారు. రిజర్వాయర్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక పరిస్థితులను ఆమెకు వివరించారు. మంత్రి సవిత మాట్లాడుతూ గుడి, గ్రామం ఎక్కడికిపోవన్నారు. స్థల పరిశీలన తర్వాతే గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణ విషయాలు వెల్లడిస్తామన్నారు. ప్రస్తుతం ప్రతిపాదనలు మాత్రమే ప్రభుత్వానికి పంపామన్నారు. ప్రభుత్వ భూములు ఎక్కడుంటే అక్కడే సర్వే నిర్వహించి రిజర్వాయర్ నిర్మాణాన్ని చేపడతామన్నారు. గుడిపల్లిలో గ్రామసభలు నిర్వహించి మీ అభిప్రాయాలు తీసుకున్న తరువాతే ముందుకెళ్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గోరంట్ల మార్కెట్‌యార్డ్ చైర్మన్ శైలజ, టీడీపీ నాయకులు రంగేపల్లి వెంకటరమణ, కన్వీనర్ వెంకటేశులు, డీవీ ఆంజనేయులు, సూరి, కిష్టప్ప, సంజీవరెడ్డి, శరత్‌చంద్ర, రామకృష్ణ, శ్రీధర్, మాజీ సర్పంచ్ పెద్దసుబ్బన్న, సీపీఎం నాయకులు పెద్దన్న, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముగిసిన రైతన్నా... మీకోసం

ఇంటింటి ప్రచారం పూర్తి

నేడు రైతు సేవాకేంద్రాల్లో వర్క్‌షాప్‌లు

వరుసగా మూడు సీజన్ల యాక్షన్ ప్లాన్ తయారీ

కమిషనరేట్‌కు నివేదికలు

అనంతపురం అర్బన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పంచసూత్రాలతో లాభసాటి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్నా.. మీకోసం' ఇంటింటి ప్రచారం మంగళవారంతో ముగిసింది. గతనెల 24వతేదీ నుంచి ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం జిల్లాలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో స్థానిక రైతులతో వ్యవసాయ అధికారులు, సిబ్బంది వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో ఉమామహేశ్వరమ్మ.. వ్యవసాయ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

జిల్లావ్యాప్తంగా ఇప్పటిదాకా రైతన్నా.. మీకోసం నిర్వహణ తీరుపై చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆఖరు రోజు రైతు సేవాకేంద్రాల్లో రైతులతో వర్క్‌షాప్ నిర్వహించి, ఈ ఏడాది రబీ, వచ్చే ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారీపై సమాలోచనలు జరిపారు.

నేడు వర్క్‌షాప్‌లు

రైతన్నా.. మీకోసంలో భాగంగా ఆఖరు రోజు బుధవారం జిల్లాలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో రైతులతో వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేసి, పక్కాగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని నిర్ణయించారు. రైతు సేవా కేంద్రాలవారీగా తయారు చేసిన యాక్షన్ ప్లాన్‌ను క్రోడీకరించి, మండలాలవారీగా ప్రణాళికలు జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయానికి పంపనున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండలాల వారీగా వచ్చిన యాక్షన్ ప్లాన్‌ను క్రోడీకరించి, జిల్లాస్థాయి యాక్షన్ ప్లాన్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్‌కు పంపనున్నారు.

పీఏబీఆర్ గేట్లు బంద్

● కుడికాలువలో పెరిగిన ప్రవాహం

కూడేరు, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెన్నహోబిలం రిజర్వాయర్ (పీఏబీఆర్) గేట్లను మంగళవారం బంద్ చేశారు. కుడికాలువకు నీటి విడుదలను పెంచడంతో రిజర్వాయర్ ప్రధాన గేట్లు బంద్ చేశారు. ప్రస్తుతం కుడి కాలువలో 650 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉందని డీఈ వెంకటరమణ తెలిపారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి 670 క్యూసెక్కుల నీరు పీఏబీఆర్‌లోకి వస్తోందన్నారు. రిజర్వాయర్ నుంచి దాదాపు 1000 క్యూసెక్కుల నీరు బయటకు వెళ్తోందన్నారు. కుడికాలువ నీరు మంగళవారం రోజున కూడేరు మండలం దాటి రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కాలువ కింద దాదాపు 48 చెరువులను నింపడానికి చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. కుడికాలువ గేట్లు మొరాయించడంతో నీటి విడుదలకు ఇబ్బందులు తలెత్తాయి. అదే సమయంలో రిజర్వాయర్‌లోకి ఇన్‌ఫ్లో పెరగడంతో ప్రధాన గేట్లు ఎత్తి నీరు విడుదల చేశారు. కుడి కాలువ గేట్లను



కలగళ్ల గ్రామం వద్ద కుడి కాలువలో ప్రవహిస్తున్న నీరు

రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, నిపుణులు చాకచక్యంగా పైకి లేపి, నీటిని విడుదల చేశారు. దీంతో ప్రధాన గేట్లను బంద్ చేశారు.

పూత.. జాగ్రత్త..

● మామిడిలో సస్యరక్షణతో అధిక దిగుబడులు

● వాతావరణం మారుతోంది.. అప్రమత్తంగా ఉండాలి

● జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్



పూత మొగ్గ దశలో మామిడి

పుట్టపర్తి రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మామిడి తోటలు పూత దశకు వచ్చాయనీ, సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యానవన శాఖాధికారి చంద్రశేఖర్ సూచించారు. పూతను కాపాడుకుంటే మేలైన దిగుబడులు సాధించవచ్చని చెబుతున్నారు. మామిడిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను ఆయన మంగళవారం వివరించారు. జిల్లాలో నవంబరులో కురిసిన వర్షాల కారణంగా మామిడితోటలు కాస్తా ఆలస్యంగా పూతకు వచ్చాయి. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు, కదిరి, గాండ్లపెంట, తలుపుల గోరంట్ల, తనకల్లు, ఓబుళదేవరచెరువు, నల్లమాడ తదితర మండలాల్లో 20వేల హెక్టార్లలో మామిడి సాగు చేస్తున్నారు. పూతదశలో ఉన్న మామిడితోటల రైతన్నలు మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సరైన జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పూత ఒకేసారి రావడానికి మోనోక్రోటోఫాస్ 1.6 ఎంఎల్, సల్ఫర్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పదిరోజుల తర్వాత ఇమిడి క్లోప్రిడ్ 0.5 ఎంఎల్, హెక్సాజోనల్ 2 ఎంఎల్, 13:0:45, 10 గ్రాములతోపాటు ఏదేని సూక్ష్మధాతువు మిశ్రమం 2 గ్రాములు లీటరు నీటికి కలిపి స్ప్రే చేయాలి. పదిరోజుల అనంతరం బోరాన్ 2 గ్రాములు సూక్ష్మధాతువు 2 గ్రాములు, కార్బండాజిమ్ గ్రాము చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. తేనెమంచు పురుగు కనిపిస్తే తోటలో ఇమిడాక్లోప్రిడ్ 0.5 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి స్ప్రే చేసుకోవాలి. పూతమొగ్గలపై మంచు చేరుతుండడంతో పూత నల్లగా మారిపోయి పిందెకట్టకుండా రాలిపోతుంటే హెక్సాకొనజోల్ 2 ఎంఎల్‌గానీ, తయోక్సినేట్‌మిథైల్ గ్రాముగానీ 0.3 ఎంఎల్ ఇమిడాక్లోప్రిడ్ లీటరు నీటికి కలిపి స్ప్రే చేసుకోవాలి.

పండు ఈగను అరికట్టాలి



జిల్లా ఉద్యాన శాఖాధికారి చంద్రశేఖర్

మామిడి కాయలను ఆకర్షించి రైతులను నష్టపరిచే పండు ఈగ నివారణ చర్యలు ఇప్పటి నుంచే చేపడితే నష్టాలను తగ్గించుకుని, అధిక దిగుబడులు సాధించవచ్చు. ఇందుకు పండుఈగను ఆకర్షించే బుట్టలు అమర్చుకోవాల్సి ఉంటుంది. జిల్లాలో మామిడితోటలు వారం రోజులుగా పూతదశలోకి వచ్చాయి. పూత ఆశాజనకంగా ఉంది. పూత పిందె దశలో సరైన సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు. మామిడిపంటలో సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై తోటల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి, రైతులకు సూచనలు ఇస్తున్నామని ఉద్యానవన శాఖాధికారి వివరించారు.

(3వ పేజీ తరువాయి)

వేశారు. ఆరోపణలు వచ్చిన 11మంది డీసీటీఓలు, ఏసీటీఓలకు రెండు ఇంక్రిమెంట్లు కట్ చేశారు. విచారణలో జూనియర్ అసిస్టెంట్ వినాయక్ తానే తప్పు చేసినట్లు ఒప్పుకున్నాడు. అలాగే నకిలీ చలానాలతో స్వాహా చేసిన సొమ్మునంతా తిరిగి చెల్లించారు. కాగా ఇదే బూచిగా చూపుతూ దశాబ్దం గడిచినా తమకు ప్రమోషన్లు ఇవ్వకపోవడం అన్యాయమంటూ సంబంధిత 11మంది అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మనస్తాపంతో మహిళా డీసీటీఓ రాజీనామా

కొందరు తమకు ఇంక్రిమెంట్లు కట్ చేశారని, మరికొందరు ప్రమోషన్లు ఇవ్వాలని కోరుతుంటే, ఇదే విషయంలో ఓ మహిళా అధికారిణి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. డీసీటీఓగా ఉన్న అర్చనకు నిజాయతీ అధికారిణిగా పేరుంది. ఆమె ఎక్కడికైనా తనిఖీలకు వెళ్లినప్పుడు కాఫీ తాగితే దానికి కూడా తన సొంత డబ్బు చెల్లించేవారని సిబ్బంది చెబుతారు. ఇంత నిజాయతీగా ఉన్న తనపై ఈ మచ్చ ఏంటి అని ఆమె మనస్తాపం చెందారు. ఈ

ఎన్నేళ్లీ శిక్ష..?

క్రమంలో విజయవాడలో పనిచేస్తున్న సమయంలో ఏడాదిన్నర క్రితం ఉద్యోగానికి రాజీనామా చేశారు.

ఆ అకౌంటెంట్ ఎక్కడ..?

నకిలీ చలానాల బాగోతం విషయంలో కీలకంగా వ్యవహరించిన ఓ అకౌంటెంట్ ఎక్కడున్నాడనేది అంతుబట్టడం లేదు. ఆ వ్యవహారంలో అకౌంటెంట్ నారాయణస్వామిపై అనేక ఆరోపణలు వినిపించాయి. అకౌంటెంట్ నారాయణస్వామి ఎక్కడున్నాడో ఇప్పటివరకు అతీ గతీ లేదు. అప్పట్లో పోలీసులు సైతం సరిగా పట్టించుకోలేదనే విమర్శలున్నాయి. అకౌంటెంట్‌ను సరిగా విచారించి ఉంటే నకిలీ చలానాల్లో ఎవరెవరి పాత్ర ఎంత ఉందో స్పష్టంగా తెలిసేదని ఆ శాఖ వర్గాలంటున్నాయి. అదే సమయంలో అనంతపురం సర్కిల్-2లో నగేష్ అనే ప్రైవేట్ వ్యక్తి బ్యాంకులకు చలానా డబ్బు తీసుకెళ్లేవాడు. అతన్ని విచారించినా పలు విషయాలు బయటకు వచ్చేవని, అతడి విచారణ విషయంలోనూ పోలీసులు అలసత్వం వహించారనే ఆరోపణలున్నాయి.

కోర్టు చురకలు

నకిలీ చలానాల కేసు ఇంకా అనంతపురం కోర్టులో కొనసాగుతుండగానే తమకు ఇంక్రిమెంట్లు కట్ చేశారని, ప్రమోషన్లు నిలిపివేశారని సంబంధిత అధికారులు హైకోర్టుకెళ్లారు. డీసీటీఓ ఏఎస్‌కే ప్రసాద్, ఏసీటీఓ సురేందర్‌రెడ్డి, డీసీటీఓ సుభాష్, ఏసీటీఓ నాగలక్ష్మమ్మ హైకోర్టుకు వెళ్లారు. ఈ విషయంపై కోర్టు సంబంధిత ఉన్నతాధికారులకు చురక అంటించినట్లు సమాచారం. నకిలీ చలానాల రూపంలో తీసుకున్న డబ్బు వసూళ్లయ్యాక, తప్పు చేసిన వారు ఒప్పుకున్నాక మిగతావారిని ఎందుకు శిక్షించాలని ప్రశ్నించినట్లు తెలిసింది. వారికి ప్రమోషన్ల విషయం పరిశీలించాలని ఆదేశించినట్లు సమాచారం. కాగా ప్రస్తుతం జిల్లా కేంద్రంలో పన్నుల శాఖలో జేసీ కార్యాలయంలో పనిచేస్తున్న వినాయక్ కూడా తనకు ప్రమోషన్ కావాలని కోరుతున్నట్లు సమాచారం.

ఆ విషయం నా దృష్టిలో లేదు

పదేళ్ల కిందట జరిగిన నకిలీ చలానా వివాదం నా దృష్టిలో లేదు. ఆ సమయంలో నేను ఇక్కడ లేను. ప్రమోషన్ల కోసం కోర్టుకు వెళ్లిన విషయం కూడా తెలియదు. ఉద్యోగోన్నతుల అంశం ప్రభుత్వం లేదా ఉన్నతాధికారులు పరిశీలిస్తారు.


-హేమ, పన్నుల శాఖ జాయింట్ కమిషనర్

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

బొమన్ సాబ్ లుక్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాజాసాబ్'. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. జనవరి 9న విడుదలవుతోంది. ఈ చిత్రంలో అతీంద్రియ శక్తుల పరిశోధకుడిగా బాలీవుడ్ నటుడు బొమన్ ఇరానీ కీలక పాత్ర పోషిస్తున్నారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రబృందం స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. హారర్ కామెడీ జానర్‌లో ఎవర్‌గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా 'రాజా సాబ్'ను రూపొందిస్తున్నారు దర్శకుడు మారుతి. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.



కథను మలుపుతిప్పే పాత్ర పోషించాను



'అఖండ 2: తాండవం' చిత్రంలో అవకాశం వచ్చినప్పుడు నేను చాలా బిజీగా ఉన్నాను. ఒక మంచి సినిమాలో అవకాశం వస్తే తిరస్కరించకూడదు అని భావించి డేట్స్ అడ్జెస్ట్ చేసుకొని నటించాను. ఈ సినిమాలో కథను మలుపు తిప్పే పాత్ర పోషించాను' అని సంయుక్త అన్నారు. నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'అఖండ 2: తాండవం'. నందమూరి తేజస్విని సమర్పణలో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మించారు. ఈ నెల 5న విడుదలవుతోంది. ఈ సందర్భంగా కథానాయిక సంయుక్త సినిమా విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

- సంయుక్త

- "అఖండ 2: తాండవం' చిత్రం 'అంచనాలకు మించి ఉండబోతోంది. బోయపాటి గారు గ్రేట్ విజన్‌తో తెరకెక్కించారు. విజువల్స్ అద్భుతంగా ఉంటాయి.
- ఈ చిత్రంలో నా పాత్ర చాలా కీలకంగా, స్టైలిష్‌గా ఉంటుంది. నా కెరీర్‌లో తొలిసారి ఓ మాస్ సాంగ్ చేశాను. ఇలాంటి మాస్ సాంగ్ ఇప్పటివరకూ చేయలేదు. చాలా కష్టపడ్డాను. ప్రాక్టీస్ చేసే సమయంలో మోకాలు దెబ్బతిని సహకరించకపోవడంతో ఫిజియోథెరపీ చేయించుకున్నా.
- బాలకృష్ణ గారు దర్శకుల నటుడు. వారు ఎలా చెబితే అలా చేస్తారు. నటుడిగానూ ఆయన విజన్ అద్భుతం. సెట్‌లో ఆయన చాలా స్నేహంగా ఉండేవారు. ఆయన నటించిన 'డాకూ మహరాజ్' నా ఫేవరేట్ చిత్రం.
- తమన్ సంగీతం, ముఖ్యంగా సంస్కృత శ్లోకాలతో సాగే నేపథ్య సంగీతం ప్రేక్షకులను అలరిస్తుంది. మా నిర్మాతలు రామ్, గోపీ గారు మేకింగ్‌లో రాజీ పడలేదు. సినిమాను ప్రేక్షకులకు చేరువ చేసేందుకు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కథానాయికగా స్వయంభు, నారీ నారీ నడుమ మురారి చిత్రాలు చేస్తున్నాను.

అఖండ 2 టికెట్ ధరల పెంపు

- ఏపీ ప్రభుత్వ అనుమతి

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన 'అఖండ 2' సినిమా టికెట్ ధరల పెంపునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం అనుమతిచ్చింది. ఈ నెల 5న ఈ చిత్రం విడుదలవుతోంది. నిర్మాతల వినతి మేరకు భారీ బడ్జెట్ సినిమాలకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతి జారీ చేస్తోంది. అందులో భాగంగానే ఈ సినిమా విడుదలైన తొలి పది రోజులు టికెట్ ధరలు పెంచుకునేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు పూర్తి అనుమతి లభించింది. సింగిల్ స్క్రీన్లలో సాధారణ రేటుపై రూ. 75, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 100 పెంపునకు అనుమతించింది. ఈ నెల నాలుగున ప్రదర్శించే ప్రీమియర్ షో టికెట్ ధర రూ. 600గా నిర్ణయించారు.

విందు భోజనంలా ఎంజాయ్ చేసే సినిమా



క్రికెట్ క్రీడ నేపథ్యంలో కామెడీ ప్రధానాంశంగా రూపుదిద్దుకున్న చిత్రం 'గేట్'. సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా నటించారు. ఎం. చంద్రశేఖర్ నిర్మించారు. మంగళవారం నిర్మాత దిల్‌రాజు టీజర్‌ను విడుదల చేసి, యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ 'అడ్డంకులను దాటుకొని ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దాం. మంచి అభిరుచితో చేసిన సినిమా ఇది. ప్రేక్షకులు విందు భోజనంలా ఎంజాయ్ చేస్తారు. మణిశర్మ నేపథ్య సంగీతం సినీ ప్రియులను మెప్పిస్తుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం' అని చెప్పారు. సహ నిర్మాత రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 'ఈ సినిమాను మాస్ ఎంటర్‌టైనర్‌గా తీశాం. చంద్రశేఖర్ రెడ్డి ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు' అని తెలిపారు. ఆద్యంతం వినోదం పంచే చిత్రమిదని దివ్యభారతి తెలిపారు.

యువతకు కనెక్ట్ అయ్యే కథ



రివేంజ్ స్టోరీతో సాగే థ్రిల్లింగ్ ప్రేమకథా చిత్రం 'సైక్ సిద్ధార్థ్'. శ్రీనందు, యామిని భాస్కర్ జంటగా నటించారు. వరుణ్‌రెడ్డి దర్శకత్వంలో శ్రీనందు, శ్యామ్ సుందర్‌రెడ్డి నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా శ్రీనందు మాట్లాడుతూ 'ఇప్పుడున్న సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథతో తెరకెక్కిన చిత్రమిది. సురేశ్‌బాబు గారు సినిమా చూసిన వెంటనే పంపిణీ చేసేందుకు అంగీకరించారు. సురేశ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను తీసుకోవడంతో నా కల నెరవేరినట్లయింది' అని చెప్పారు. వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ 'ప్రచార చిత్రాలకు చక్కని ప్రేక్షకాదరణ దక్కింది. అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే చిత్రమిది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా స్క్రీన్‌ప్లేలో చాలా మార్పులు చేశాం' అని చెప్పారు.

అనుమాన పక్షి వచ్చేది అప్పుడే



రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ జంటగా 'డీజే టిల్లు' ఫేమ్ విమల్ కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అనుమాన పక్షి'. చిలక ప్రొడక్షన్స్‌పై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. తాజాగా సినిమా విడుదల తేదీని వెల్లడిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు మేకర్స్. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. వినోద ప్రధానంగా సాగే ఈ సినిమా విమల్ కృష్ణ మార్క్‌తో స్టైలిష్‌గా ఉండనుందని చెప్పారు. రాగ్ మయూర్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని పేర్కొన్నారు. అతిగా ఆలోచిస్తూ, అతి జాగ్రత్తతో ఉండే ఆయన రోల్ ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాక, కడుపుబ్బా నవ్విస్తుందని మేకర్స్ అన్నారు. బ్రహ్మాజీ, ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి డీఓపీ: సునీల్‌కుమార్ నామా, సంగీతం: శ్రీచరణ్ పాకాల.

ప్రేమ కోసం యుద్ధం



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా 'కలర్ ఫొటో' ఫేమ్ సందీప్ రాజ్ తెరకెక్కించిన చిత్రం 'మోగ్లీ 2025'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బేనర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మించారు. ఈ నెల 12న సినిమా విడుదలవుతోంది. మంగళవారం చిత్రం ట్రైలర్‌ను హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి, చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ట్రైలర్‌లో పాత్రలను, కథా నేపథ్యాన్ని పరిచయం చేసిన విధానం ఆకట్టుకుంది. 'తన ప్రేమ కోసం యుద్ధం చేసే ప్రతీవాడు హీరోనే' అంటూ కథానాయకుడు పలికిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. బండి సరోజ్‌కుమార్ ఈ సినిమాలో విలన్‌గా నటించారు. హర్ష చెముడు కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి ఎడిటర్: కోదాటి పవన్‌కల్యాణ్, డీఓపీ: రామ మారుతి ఎమ్, సంగీతం: కాలభైరవ.

కాంతారపై కామెడీ



రణ్‌వీర్ క్షమాపణలు

కాంతార చిత్రంపై తాను చేసిన వ్యాఖ్యలకు బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ మంగళవారం క్షమాపణలు చెప్పారు. ఎవరినీ కించపరచడం తన ఉద్దేశం కాదని తెలిపారు. 'రిషబ్ శెట్టి బాగా నటించారని చెప్పడం కోసమే నేను అలా నటించాను. అలాంటి సన్నివేశాల్లో నటించాలంటే చాలా కష్టం. అయినా ఏ ఇబ్బంది లేకుండా అటువంటి సన్నివేశాలను ఎంతో ఈజ్‌తో చేసే ఆయనంటే నాకు చాలా ఇష్టం. మన దేశంలోని ప్రతీ సంప్రదాయం మీద నాకు అపారమైన గౌరవం ఉంది. నా వ్యాఖ్యలు ఎవరినైనా బాధపెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొన్నారు. 'కాంతార'పై రణ్‌వీర్ చేసిన వ్యాఖ్యలపై హిందూ జనజాగృతి సమితి ఫిర్యాదు చేసింది. ఆయన చేసిన కామెంట్స్ హిందువుల విశ్వాసాన్ని దెబ్బతీశాయని పేర్కొంది. గోవాలో ఇటీవలె ముగిసిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) వేడుకల్లో రణ్‌వీర్ 'కాంతార' చిత్రంపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. వేదికపై మాట్లాడుతూ "కాంతార సినిమాలో రిషబ్ శెట్టి నటన అద్భుతం. హీరో పాత్రలోకి దెయ్యం ప్రవేశించినప్పుడు వచ్చే సన్నివేశాలు చాలా బాగున్నాయి" అని రణ్‌వీర్ పేర్కొన్నారు. ఆ సినిమాలో ఎంతో పాపులర్‌గా మారిన 'ఓ' అనే శబ్దాన్ని స్టేజీపై అనుకరించారు. దేవతను ఆయన దెయ్యంగా పోల్చాడని కర్ణాటక వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు.

వినూత్నంగా వన్ బై ఫోర్



నూతన నటీనటులతో సరికొత్త తరహాలో తెరకెక్కిన కామెడీ థ్రిల్లర్ 'వన్ బై ఫోర్'. వెంకటేశ్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్ జంటగా నటించారు. బాహుబలి పళని కె. దర్శకత్వంలో రంజన రాజేశ్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా నిర్మించారు. ఈ నెల 12న విడుదలవుతోంది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో చిత్రబృందం ట్రైలర్‌ను విడుదల చేసింది.

ఈ సందర్భంగా వెంకటేశ్ పెద్దపాలెం మాట్లాడుతూ 'కొత్త తరహా కథాంశంతో ఈ క్రైమ్ డ్రామాను తీశాం. పళని గారి టేకింగ్ సినిమాకు ప్రత్యేకాకర్షణ. 'హారర్, సస్పెన్స్ అంశాలు, పోరాట ఘట్టాలు చాలా బావుంటాయి' అని చెప్పారు. దర్శకుడు మాట్లాడుతూ 'క్రైమ్ అంశాలతో పాటు మానవ సంబంధాలను చర్చిస్తూ సందేశాత్మకంగా సాగే చిత్రమిది. పతాక ఘట్టాలే సినిమాకు హైలెట్' అని చెప్పారు. కథ మీద నమ్మకంతో ఈ చిత్రాన్ని నిర్మించాం, ప్రేక్షకులు ఆశించే అంశాలతో ఆసక్తికరంగా సాగుతుంది అని నిర్మాతలు తెలిపారు.

విడుదలకు సిద్ధం



భాస్కర్, కోటేశ్వర రావు ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కిన చిత్రం 'విధాత'. మణికంఠ రాజేంద్రబాబు దర్శకత్వంలో అప్పిని పల్లె భాస్కర చారి నిర్మించారు. విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా మణికంఠ రాజేంద్రబాబు మాట్లాడుతూ 'ఇదో వైవిధ్యభరితమైన చిత్రం. పాత్రలన్నీ సహజ సిద్ధంగా ఉంటాయి' అని అన్నారు. 'ఓ యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించాము' అని అప్పిని పల్లె భాస్కర చారి తెలిపారు.

ప్రాణాలు తీసిన పొగమంచు

కర్ణాటకలో డివైడర్‌ను ఢీకొట్టిన కారు
గుడ్డంపల్లికి చెందిన దంపతుల మృతి
దిక్కులేనివారైన ఇద్దరు కుమారులు


నుజ్జయిన మారుతీవ్యాన్


కృష్ణారెడ్డి, జ్యోతి (ఫైల్)

మడకశిర రూరల్, టౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని గుడ్డంపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి(41), జ్యోతి(35) దంపతులు కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వారి కుమారుడు మధుసూదన్ రెడ్డి, మరో వ్యక్తి చిదంబర రెడ్డి గాయపడ్డారు. పొగమంచు కారణంగా రోడ్డు కనిపించకపోవడంతో హొసకెరె వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. కృష్ణారెడ్డి రెండేళ్ల క్రితం బెంగళూరుకి వలస వెళ్లారు. అక్కడ కారు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. స్వగ్రామం గుడ్డంపల్లిలో బంధువుల పెళ్ళి ఉండంతో శనివారం తన భార్య, కుమారులు మధుసూదన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి వచ్చారు. పెద్ద కుమారుడు మధుసూదన్ రెడ్డికి బెంగళూరులో పరీక్ష ఉండటంతో మరో వ్యక్తి చిదంబర రెడ్డితో కలసి సోమవారం తెల్లవారు జామున కారులో బెంగళూరుకు బయలుదేరారు. గుడ్డంపల్లి నుంచి 30 కి.మీ. ప్రయాణించాక ప్రమాదం జరిగింది. తల్లిదండ్రుల మృతితో ఇద్దరు కుమారులు దిక్కులేనివారయ్యారు. మధు హొసన్‌లో ఇంటర్ చదువుతుండగా, విష్ణు బెంగళూరులో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రమాదంతో గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.

రోడ్డు ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి


గంగులప్ప (ఫైల్)

ఓబుళదేవరచెరువు, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దగుంట్లపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి, టీడీపీ కార్యకర్త ఉగ్గన్నగారి గంగులప్ప (55) మంగళవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బంధువులు తెలిపిన మేరకు గంగులప్ప గొర్రెలు మేపుకుంటూ రోడ్డు పక్కన ఉండగా గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీ కొట్టి ంది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను బంధువులు ఓడీచెరువు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతుడికి భార్య రమణమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుమారుడు నరసింహమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్‌హెచ్ఓ వెంకటేష్ తెలిపారు. గంగులప్ప మృతి పట్ల ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని పేర్కొన్నారు.

రక్తస్రావంతో గర్భిణి..


గంగమ్మ (ఫైల్)

కణేకల్లు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల్యం గ్రామానికి చెందిన గర్భిణి గంగమ్మ(26) తీవ్ర రక్తస్రావంతో అనంతపురం ప్రభుత్వాస్పత్రిలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. డి.హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామానికి చెందిన గంగమ్మను ఐదేళ్ల కిందట మాల్యంకు చెందిన సురేష్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరికి ఏడాదిన్నర వయసు కుమారుడు ఉన్నారు. గంగమ్మ ప్రస్తుతం ఏడు నెలల గర్భిణి. సోమవారం మధ్యాహ్నం తీవ్ర కడుపునొప్పి రావడంతో కళ్యాణదుర్గంలోని ఆర్డీటీ ఆసుపత్రికి వెళ్లారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం పెద్దాస్పత్రికి తీసుకెళ్లారు. గర్భంలోనే బిడ్డ చనిపోయిందని వైద్యులు అబార్షన్ చేయగా గంగమ్మకు తీవ్ర రక్తస్రావమై మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బంధువులు పేర్కొన్నారు. దీంతో బంధువులు శోకంలో మునిగిపోయారు.

డిప్యూటీ ఎంపీడీఓలకు పోస్టింగ్స్

అనంతపురం న్యూటౌన్, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ ఎంపీడీఓలుగా ప్రమోషన్ పొందినవారికి పోస్టింగ్స్ ఇస్తూ కమిషనర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లాకు కేటాయించిన వారిలో 30 మందికి మండలాలు కేటాయిస్తూ కలెక్టర్ ఆనంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈక్రమంలోనే కొందరు రిలీవ్ అయ్యి అక్కడ డిప్యూటీ ఎంపీడీఓలుగా బాధ్యతలు చేపట్టారు. మరో రెండు రోజుల్లో మిగిలిన వారు కూడా రిలీవ్ అయి వారికి కేటాయించిన మండలాల్లో బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న స్థానంలో పెండింగ్ వర్క్ పూర్తి చేస్తేనే రిలీవ్ చేస్తామని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు డిబార్

అనంతపురం ప్రెస్‌క్లబ్, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): డిగ్రీ పరీక్షల్లో (3, 5వ సెమిస్టర్) ముగ్గురు డిబార్ అయినట్లు ఎస్కేయూ పరీక్షల విభాగం డైరెక్టర్ ఆచార్య జీవీ రమణ తెలిపారు. ఉమ్మడి జిల్లాలో డిగ్రీ 3, 5వ సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. 54 కేంద్రాల్లో మొత్తం 15000 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. ఇందులో గుంతకల్లులోని ఎస్వీ కళాశాలలో ఒకరు, అనంతపురం నగరంలోని ఎస్ఎల్ఎన్ కళాశాలలో ఇద్దరు మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్నట్లు గుర్తించి డిబార్ చేసినట్లు ఆయన తెలిపారు.

చోరీ కేసులో రెండేళ్ల జైలు

కదిరి లీగల్/ ముదిగుబ్బ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): దొంగతనం కేసులో ముద్దాయికి రెండేళ్ల జైలు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ కదిరి కోర్టు తీర్పు ఇచ్చినట్లు సీఐ శివరాముడు మంగళవారం తెలిపారు. సీఐ తెలిపిన మేరకు సుమారు ఐదేళ్ల కిందట ధర్మవరం రూరల్ ఉప్పినేసిపల్లి గ్రామానికి చెందిన భీమినేని అమరనాథ్‌నాయుడు ముదిగుబ్బ రైల్వేస్టేషన్ రోడ్డులోని రైల్వే క్వార్టర్స్‌లోని ఓ ఇంటిలో చోరీకి పాల్పడ్డాడు. మూడు తులాల బంగారు ఆభరణాలు, పదివేల నగదు చోరీ చేసినట్లు అప్పట్లోనే ముదిగుబ్బ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు ఆభరణాలు రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు వాదోపవాదాల అనంతరం కదిరి జుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయాధికారి లోకనాథం సాక్ష్యాలను పరిశీలించి ముద్దాయికి శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరఫున ఏపీపీ పద్మజ వాదనలు వినిపించారు.

పేలుడు పదార్థాల అపహరణ

పెద్దవడుగూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోనాపురం సమీపంలో గల కార్తికేయ ఎంటర్‌ప్రైజెస్ గని సమీపాన గోదాములో నిల్వచేసిన దాదాపు రూ.8 లక్షల విలువగల జిలెటిన్ స్టిక్స్‌ను దుండగులు అపహరించారు. వీటిలో ఆర్డినరీ డిటోనేటర్లు, పవర్‌జెల్, డీకార్డ్ ఉన్నట్లు తెలుస్తోంది. సంబంధిత యజమాని తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భూగర్భ గనిలో ముడిఖనిజాన్ని వెలికి తీసేందుకు జిలెటిన్ సిక్స్ సమీపంలో ఉన్న గదిలో ఉంచామన్నారు. మంగళవారం ఉదయం వచ్చి చూడగా.. గదివెనుక భాగాన రంధ్రంచేసి అపహరించుకుపోయారన్నారు. సమాచారం అందుకున్న తాడిపత్రి ఏఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి క్లూస్ టీంతో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పెద్ద మొత్తంలో జిలెటిన్ స్టిక్స్ చోరీ అవడం చర్చనీయాంశంగా మారింది.


ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ

అనుకున్నట్లే

సబ్జెక్టు టీచర్లు లేని స్కూళ్లకు వలంటీర్లు
అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పేరుతో జిల్లాకు 80పోస్టులు
ముందే చెప్పిన 'ఆంధ్రజ్యోతి'

అనంతపురం విద్య, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): సబ్జెక్టు టీచర్లు లేని స్కూళ్లలో విద్యా వలంటీర్లతో బోధన చేయించనున్నారు. ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్ పాఠశాలలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉండటంతో బోధన కుంటుపడుతూ వస్తోంది. ఈనేపథ్యంలో తొలుత విద్యార్థుల సంఖ్య ఆధారంగా మిగులు టీచర్లను గుర్తించి ఆయా పాఠశాలలకు పంపాలని ఆలోచించారు. అలా చేస్తే రాజకీయనేతల నుంచి ఒత్తిళ్లు వస్తాయని విరమించుకున్నారు. సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్న చోట వలంటీర్లను నియమించనున్నట్లు నెల రోజులు కిందటే 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన విషయం తెలిసిందే. అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల పేరుతో వలంటీర్ల నియామకానికి కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. అనంతపురం జిల్లాకు స్కూల్ అసిసెంట్ పోస్టులు 60, ఎస్‌జీటీ పోస్టులు 20 మంజూరు చేశారు. ఇందులో ఎస్ఏ తెలుగు 09, ఎస్ఏ హిందీ 20, ఎస్ఏ ఉర్దూ 3, ఎస్ఏ గణితం 7, ఎస్ఏ ఫిజికల్‌సైన్స్ 2, ఎస్ఏ బయాలజికల్‌సైన్స్7, ఎస్ఏ సోషియల్2, ఎస్ఏ సోషియల్ ఉర్దూ 5 పోస్టులు ఉన్నాయి.

8లోగా ఎంపిక ప్రక్రియ పూర్తి

ఈనెల 8లోగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల(విద్యావలంటీర్లు)నియామక ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ విజయరామ రాజు ఆదేశాలు జారీ చేశారు. స్కూల్ అసిసెంట్లకు రూ.12,500, ఎస్‌జీటీలకు రూ.10,000 గౌరవ వేతనం సమగ్రశిక్ష ద్వారా అందించేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ నియామకాలను కలెక్టరు ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులు చేపట్టాల్సి ఉంది. ఈ నియామకం ఈ విద్యాసంవత్సరం ముగింపు వరకే కావడంతో ఎక్కడ అవసరమో అక్కడి లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అక్కడ అభ్యర్థుల నుంచి పోటీ ఉంటే, మెరిట్‌కు ప్రాధాన్యం ఇచ్చి తీసుకోవాలని కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో వలంటీర్ల నియామకాలపై డీఈఓ ప్రసాద్‌బాబు కసరత్తు మొదలు పెట్టారు. రాష్ట్రస్థాయి నుంచే ఏ మండలం, ఏ పాఠశాలకు ఏసబ్జెక్టు వలంటీర్ పోస్టుఅని జాబితా పంపారు. అయితే ఆమేరకు అక్కడ అవసరం లేదని, మరో చోటకు అవసరముందని దీనిపై రాష్ట్ర అధికారులతో స్పష్టత తీసుకొని అవసరం ఉన్నచోటకు సర్దుబాటు చేస్తామని డీఈఓ తెలిపారు.

ఎట్టకేలకు..!

రేపు డీడీఓ కార్యాలయం ప్రారంభం
వర్చ్యువల్‌గా ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న డీడీఓ కార్యాలయం

అనంతపురం న్యూటౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) అనంతపురం డీడీఓ (డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ అధికారి) కార్యాలయం ప్రారంభానికి రంగం సిద్ధం చేశారు. గత ప్రభుత్వంలో ప్రమోషన్లపై ఎంపీడీఓలను డీఎల్‌డీలుగా నియమించారు. కూటమి ప్రభుత్వం వారిని డీడీఓ లుగా మార్చింది. అలాగే ఆర్డీఓ స్థాయిలో కార్యాలయం కూడా ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఈ కార్యాలయంలోనే డీఎల్‌పీఓ (డివిజనల్ పంచాయతీ అధికారి), డ్వామా నుంచి ఏపీడీ (అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్) కార్యాలయాలు ఉండేలా చర్యలు చేపట్టింది. ఆగస్టు 19లోపే కార్యాలయ నిర్మాణ వివరాలను కమిషనర్ కార్యాలయానికి పంపించాలని జడ్పీ సీఈఓ ఆదేశాలు వచ్చాయి. అయితే అప్పటి వరకు డీడీఓగా ఎవరూ లేకపోవడంతో దాన్ని ఎవరూ పట్టించుకోలేదు. అయితే అనంతరం డీడీఓగా నాగశివలీలా బాధ్యతలు చేపట్టడంతో కమిషనర్ కార్యాలయానికి సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో అధికారులు హడావుడిగా డీడీఓ కార్యాలయం ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. జడ్పీ ఆవరణలో ఖాళీగా ఉన్న పలు భవనాలను పరిశీలించారు. అవి సరిపోకపోవడంతో అనంతపురం రూరల్ మండలంలో నూతనంగా నిర్మించిన సచివాలయం-2 భవనం డీడీఓ కార్యాలయం ఏర్పాటుకు అనువుగా ఉందని అధికారులు భావించి, అభివృద్ధి పనులు చేపట్టారు. అక్టోబరు 2న ఈ కార్యాలయాన్ని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభింపజేసి, వినియోగంలోకి తేవడానికి చర్యలు చేపట్టారు. అప్పుడు నెలకొన్న పరిస్థితుల కారణంగా ప్రారంభించలేకపోయారు. అయితే గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని డీడీఓ కార్యాలయాలు ప్రారంభించేలా ముహూర్తం ఖరారు చేశారు. ఏదో ఒక ప్రాంతం నుంచి డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ వర్చ్యువల్‌గా వీటిని ప్రారంభించనున్నారు. అనంతరం స్థానిక నాయకులు, జిల్లా అధికారులు స్థానికంగా ప్రారంభోత్సవానికి సంబంధించి చర్యలు చేపట్టనున్నారు.

ఏర్పాట్లు పూర్తి: వెంకటసుబ్బయ్య, జడ్పీ డిప్యూటీ సీఈఓ



డీడీఓ కార్యాలయానికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. సచివాలయ నూతన భవనంలో అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాం. స్థానిక నాయకులు, ఉన్నతాధికారుల సమక్షంలో గురువారం డీడీఓ కార్యాలయం గురువారం ప్రారంభిస్తాం.

ఇద్దరు గంజాయి విక్రేతల అరెస్టు

రెండు కేజీల గంజాయి స్వాధీనం


వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

గుంతకల్లు టౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రైల్వే ఆసుపత్రి వెనుక పాడుబడిన క్వార్టర్స్ వద్ద ఇద్దరు గంజాయి విక్రేతలను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.25వేలు విలువ చేసే గంజాయిని వన్ టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటుచేసిన సమావేశంలో అరెస్టు వివరాలను సీఐ మనోహర్ వెల్లడించారు. పట్టణంలోని ఇరానీ కాలనీకి చెందిన యాసిర్ అలీ, షేక్ మొహమ్మద్ మహారాష్ట్ర రాష్ట్రం థానే జిల్లా కోసా టౌన్ ముర‌ముర రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తులతో గంజాయి కొనుగోలు చేశారు. పట్టణంలో వంద, రెండువందల గ్రాముల ప్యాకెట్లు చేసి విక్రయించాలని రైల్వే ఆసుపత్రి వెనుక పాతబడిన క్వార్టర్స్ ముళ్లపొదల వద్ద ఉన్నారని సమాచారం రావడంతో పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో యాసిర్ అలీ, షేక్ మొహమ్మద్‌ను అరెస్ట్ చేసి వారి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారనీ, త్వరలో వారిని అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు. దాడుల్లో ఎస్ఐ కొండయ్య, హెడ్‌కానిస్టుబుళ్ల నాగేశ్వర్‌రావు, తిమ్మయ్య, కానిస్టేబుళ్ల సునీల్, ఎల్లప్ప పాల్గొన్నారు.

యువకులపై గంజాయి బ్యాచ్ దాడి

సోమందేపల్లి(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని దుర్గానగర్‌లో మంగళవారం రాత్రి గంజాయి సేవించిన బాబ్జాన్, అర్షద్, సందీప్ అటుగా వెళ్తున్న యువకులు నరేష్, సాయిపై దాడిచేసి, గాయపరిచినట్లు పోలీసులు తెలిపారు. మత్తులో ఇరువురుని దారుణంగా కొట్టి పరారైనట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించామన్నారు. యువకులపై కేసు నమోదు చేస్తామని ఏఎస్ఐ దేవానంద్ తెలిపారు. సోమందేపల్లిలో గంజాయి మత్తులో యువకుల ఆగడాలకు అంతేలేకుండా పోతోందని స్థానికులు అంటున్నారు.

చిన్నపిల్లల్లో నాడీ రుగ్మతలను అరికట్టాలి

సర్వజన ఆస్పత్రి చిన్నపిల్లల వైద్యవిభాగాధిపతి రవికుమార్

అనంతపురం వైద్యం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): చిన్నపిల్లల్లో నాడీ రుగ్మతలను సకాలంలో గుర్తించి, తగిన వైద్యం అందించడం ద్వారా అరికట్టవచ్చనని అనంతపురం సర్వజన వైద్యశాల చిన్నపిల్లల వైద్యవిభాగాధిపతి ప్రొఫెసర్ రవికుమార్ పేర్కొన్నారు. వైద్యశాలలోని ధన్వంతరి హాల్లో రీహాబిలిటేషన్ డేను మంగళవారం నిర్వహించారు. 'శిశువుల నాడీ అభివృద్ధి ప్రోత్సాహం' అనే అంశంపై డాక్టర్ రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, ఆర్ఎంఓ డాక్టర్ హేమలత, గైనకాలజీ విభాగాధిపతి డాక్టర్ శంషాద్ బేగం హాజరై, మాట్లాడారు. నెలలు నిండని కాన్పు, తక్కువ బరువుతో జన్మించిన నవజాత శిశువుల మెదడు ఎదుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. తద్వారా అవయవాల వృద్ధి ఆగిపోయి, వైకల్యం బారిన పడతారన్నారు. చిన్నపిల్లలు, మాతృత్వ, ఎస్ఎన్‌సీయూ, డీఈఐసీ ఇలా అన్ని విభాగాలు పరస్పర సహకారంతో పనిచేస్తే శిశువుల నాడీ సంబంధిత సమస్యలను పరిష్కరించవచ్చని వివరించారు. పురిటి పిల్లలుగా ఐసీయూలో అడ్మిషన్ అయినవారికి పరీక్షలు నిర్వహించి సమస్యను గుర్తించి తగిన చికిత్సలందించాలని సూచించారు. ఎస్ఎన్‌సీయూ సరైన సమయంలో చికిత్స, తల్లిపాలు తాగేలా ప్రోత్సహించడం, కంగారు మాతృ సంరక్షణ, తల్లులకు సహాయపడాలన్నారు. అనంతరం రిహాబిలిటేషన్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు ప్రవీణ్, భాస్కర్ నాయక్, ఉదయ భాస్కర్, శంకర్ నారాయణ పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైద్యులు

అనంతలో అన్వే ద్రావిడ్

కూచ్‌బెహార్ ట్రోఫీ మ్యాచ్‌లో రాహుల్ ద్రావిడ్ తనయుడు


అన్వే ద్రావిడ్

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రావిడ్ తనయుడు అన్వే ద్రావిడ్ అనంతపురంలో సందడి చేస్తున్నాడు. అనంత క్రీడాగ్రామంలోని రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న కూచ్‌బెహార్ ట్రోఫీ అండర్-19 క్రికెట్ మ్యాచ్‌లో కర్ణాటక జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఆంధ్రాతో జరుగుతున్న ఈ మ్యాచ్ రెండోరోజు మంగళవారం అన్వే ద్రావిడ్ 31 బంతుల్లో 13 పరుగులు చేశాడు. మ్యాచ్ తొలిరోజు సోమవారం టాస్ గెలిచి, బ్యాటింగ్ ఎంచుకున్న ఆంధ్రా జట్టు 5 వికెట్లకు 300 పరుగులు చేసింది. ఆ స్కోరు వద్ద రెండోరోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించింది. 415 పరుగులకు ఆలౌటైంది. ఆంధ్రా బ్యాటర్లలో వీరారెడ్డి సెంచరీ (114)కితోడు కేఎల్ శ్రీనివాస్ (98), ఏఎస్వీ లోహిత్ (74), పరమ్‌వీర్ సింగ్ (70) రాణించారు. కర్ణాటక బౌలర్లు రతన్ 4, హిరేమఠ్ 3 వికెట్లు తీశారు. అనంతరం మొదటి ఇన్నింగ్ ప్రారంభించిన కర్ణాటక 62 ఓవర్లలో 176 పరుగులకు 5 వికెట్లు కోల్పోయింది. శివానంద (56), సిద్ధార్థ అఖిల్ (60) హాఫ్ సెంచరీలు చేశారు. రాహుల్ ద్రావిడ్ చిన్న కుమారుడు అన్వే ద్రావిడ్ 31 బంతుల్లో 13 పరుగులు చేశాడు.

ఘనంగా గంధంపూజ


గంధాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న సజ్జద్ బాబా

పెనుకొండ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): దక్షిణ భారతదేశంలోనే ప్రసిద్ధిచెందిన స్థానిక బాబయ్యస్వామి దర్గాలో స్వామివారి మొదటి గంధంపూజ మహోత్సవం మంగళవారం రాత్రి 11 గంటలకు అట్టహాసంగా నిర్వహించారు. మొదటిగంధం పీఠాధిపతి సజ్జద్‌బాబా స్వగృహం నుంచి గంధం పళ్లాన్ని శిరస్సుపై ఎత్తుకుని డ్రమ్ములు, వాయిద్యాలు, పకీర్ల విన్యాసాలతో బాణసంచా పేల్చుతూ దర్గాకు చేరుకున్నారు. దర్గాలోని స్వామి సమాధికి గంధంతో పూజలు నిర్వహించారు. గంధంపూజలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

మంత్రి చాదర్ సమర్పణ

పెనుకొండ బాబయ్యస్వామి గంధం మహోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరఫున మంత్రి సవిత మంగళవారం చాదర్ సమర్పించారు. దర్గా నిర్వాహకులు ముస్లిం సంప్రదాయ పద్ధతిలో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దర్గా పీఠాధిపతి సలావుద్దీన్ బాబా, మతపెద్దలు వెంటరాగా మంత్రి సవిత చాదర్‌ను దర్గాకు తీసుకెళ్లి స్వామి సమాధికి సమర్పించారు. అనంతరం ప్రార్థనలో పాల్గొన్నారు.

రేపటి నుంచి వరి కొనుగోలు

పౌరసరఫరాల శాఖ డీఎం

ఆంధ్రజ్యోతికి స్పందన

కణేకల్లు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని గురువారం నుంచి కొనుగోలు చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ డీఎం రమేష్‌రెడ్డి, జేడీఏ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'వర్రీ తొలగేనా' శీర్షికన ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. కొనుగోలుకు సంబంధించి అధికారులతో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశమయ్యారు. అలాగే సిబ్బందికి కూడా వరి కొనుగోలుపై శిక్షణ అందించారు. సివిల్ సప్లై డీఎం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 25 వేల మెట్రిక్ టన్నుల వరిని కొనుగోలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం 13 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఏ గ్రేడ్ రకం వరి క్వింటా రూ.2389, సాధారణ రకం రూ. 2369లుతో కొనుగోలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఏఓ జగదీష్ పాల్గొన్నారు.

2,83,430 మందికి పోలియో చుక్కలు

డీఐఓ డాక్టర్ శశిభూషణ్ రెడ్డి

అనంతపురం వైద్యం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 2,83,430 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి (డీఐఓ) డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో పల్స్ పోలియో నిర్వహణపై అధికారులు, సిబ్బందికి ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. డీఎంఓ ఓబులుతో కలిసి డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి మాట్లాడారు. ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు పల్స్ పోలియో నిర్వహిస్తామన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు చిన్నారులందరికీ టీకాలు వేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీపీ డాక్టర్ విష్ణుమూర్తి, డీపీఓ కిషోర్‌కుమార్, మేనేజర్ రాజు, ఎన్‌హెచ్ఎం జగన్నాథ్ పాల్గొన్నారు.

8న ఐటీఐ కళాశాలలో అప్రెంటిష్ మేళా

అనంతపురం విద్య, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలలో ఈనెల 8వతేదీన పీఎం అప్రెంటిష్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాయప్పరెడ్డి ప్రకటనలో తెలిపారు. ఐటీఐ చదివిన వారందరూ అర్హులన్నారు. పదో తరగతి, ఐటీఐ మార్కుల జాబితాలు, ఎన్‌టీసీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, రెండు ఫొటోలు, కుల ధ్రువీకరణ పత్రం తీసుకు రావాలన్నారు. అర్హత ఆధారంగా ఆయా కంపెనీల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

14న ఎన్టీఆర్ ట్రస్టు మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

అనంతపురం విద్య, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ ట్రస్టు మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఈనెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు ట్రస్టు మేనేజింగ్ చైర్‌పర్సన్ నారా భువనేశ్వరి మంగళవారం ప్రకటనలో తెలిపారు. పరీక్షలో అర్హత సాధించిన మొదటి 25 మంది బాలికలకు ఎన్టీఆర్ విద్యాసంస్థల ద్వారా ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు. మొదటి 10 ర్యాంకులు సాధించిన వారికి నెలకు రూ.5వేలు, తర్వాత 15 ర్యాంకుల్లో నిలిచిన వారికి నెలకు రూ.3వేలు ఉపకార వేతనం ఎన్టీఆర్ బాలికల జూనియర్ కాలేజీలో ఇంటర్ పూర్తయ్యేవరకు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తిగల విద్యార్థినులు ఈనెల 12వ తేదీలోగా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వివరాలకు 7660002627 నంబరులో సంప్రదించాలని నారా భువనేశ్వరి ప్రకటనలో వివరించారు.

పెళ్లి సంబంధాలు చూస్తున్నారని ఆత్మహత్య


నందిని (ఫైల్)

యాడికి, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): ఇష్టం లేకపోయినా పెళ్లి సంబంధాలు చూస్తున్నారని ఉరేసుకున్న మండలంలోని జూటూరు గ్రామానికి చెందిన జూటూరు నందిని (23) చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందింది. ఎస్ఐ వెంకటరమణయ్య తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాడికిలోని కోటవీధికి చెందిన రఘునాథ్‌రెడ్డి కుమార్తె నందిని పీజీ వరకు చదివి ఇంటివద్ద ఉంటోంది. నందినికి తల్లిదండ్రులు ఇటీవల పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఇది ఇష్టం లేకపోవడంతో నవంబరు 29న నందిని ఇంట్లో ఉరేసుకుని, ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు కర్నూలుకు తరలించారు. చికిత్స పొందుతూ నందిని మృతిచెందినట్లు తెలిపారు. నందిని తండ్రి రఘునాథ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టంకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

గార్లదిన్నె, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు (72) చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పెద్దవడుగూరు మండలం కండ్లగూడురు గ్రామానికి చెందిన నాగమ్మ కుమారుడు కేశవరెడ్డితో కలిసి ఈనెల 30న అనంతపురం నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంలో బయల్దేరింది. గార్లదిన్నె మండలం తిమ్మంపేట సమీపంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

టమోటా కిలో రూ.35

అనంతపురం రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో కిలో టామోటా గరిష్ఠంగా రూ.35తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. మంగళవారం మార్కెట్‌కు 1200 టన్నుల టమోటా కాయలు వచ్చాయన్నారు. అదేవిధంగా టమోటా కిలో కనిష్ట ధర రూ.20, సరాసరి ధర రూ.27తో విక్రయాలు జరిగాయని పేర్కొన్నారు.

న్యూస్ బాక్స్

అంగన్‌వాడీ కేంద్రానికి తాళం

ఆయాను తొలగించాలని గ్రామస్థుల డిమాండ్



అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేసి నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

కనగానపల్లి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా అంగన్‌వాడీ కేంద్రం నిలుస్తోందని, అందుకు కారణమైన ఆయాను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ కేంద్రానికి తాళాలు వేసిన సంఘటన మద్దలచెరువు తండాలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కేంద్రంలో 9 మంది పిల్లలు ఉన్నారు. వీరికి చదువుచెప్పేందుకు వర్కర్‌గా చక్కెరమ్మ, ఆయాగా లలితాబాయి ఉన్నారు. చక్కెరమ్మ ప్రస్తుతం సెలవు పెట్టడంతో నాలుగురోజుల నుంచి ఆయా లలితాబాయి కేంద్రం నిర్వహిస్తోంది. ఈ క్రమంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఆయా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తోందని గ్రామస్థులు చంద్రానాయక్, గోపాల్‌నాయక్, పాపనాయక్, వెంకటేష్‌నాయక్, సరోజబాయ్, దేవిబాయ్, నీలాబాయ్, రుక్మిణి, చిట్టిబాయ్ ఆరోపించారు. గతంలో కేంద్రంలో నాటుసారా పట్టుబడంతో ఈమెపై కేసు నమోదు చేశారని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయంపై సూపర్‌వైజర్ లతా కిరణ్‌ను వివరణ కోరగా.. గ్రామానికి వెళ్లి విచారించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు.

డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

శింగనమల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): డిప్యూటీ ఎంపీడీవోగా అక్బర్‌వలి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. శింగనమల మండల పరిషత్‌లోనే సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అక్బర్‌వలికి ఉద్యోగోన్నతి కల్పించారు. శింగనమల డిప్యూటీ ఎంపీడీవోగా పోస్టింగ్ ఇవ్వడంతో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీడీవో భాస్కర్, పర్యవేక్షణాధికారి టి.నాగభూషణరెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

నగరపాలక సంస్థకు హెల్త్ అసిస్టెంట్లు

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థకు ఐదుగురు హెల్త్ అసిస్టెంట్లను కేటాయిస్తూ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబీ దేవి ఉత్తర్వులు జారీచేశారు. గోపాల్ (రాప్తాడు), విజయ్‌కుమార్ (తరిమెల), నాగరాజు (గడేహొతూరు), శివయ్య (గార్లదిన్నె), మురళీకృష్ణ (కూడేరు) మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎంహెచ్‌ఓ నరసింహులును మర్యాదపూర్వకంగా కలిసి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లుగా విధుల్లో చేరారు. విధుల్లో చేరిన శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లకు సర్కిళ్లు కేటాయించలేదు. నగరంలో మొత్తం ఆరు సర్కిళ్లు ఉండగా...ఒక్కరే రెగ్యులర్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. మిగిలిన ఐదుగురు మేస్త్రీలు ఇన్‌చార్జి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లుగా కొనసాగుతున్నారు.

సవాళ్లను ఎదుర్కొని విజయపథంలో సాగాలి

అనంతపురం ప్రెస్‌క్లబ్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమకు ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని విజయపథంలో ముందుకు సాగాలని జేఎన్‌టీయూ ఓటీపీఆర్‌ఐ డైరెక్టర్ ఆచార్య జీవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఓపీటీఆర్‌ఐ కళాశాలలో నూతనంగా ప్రవేశం పొందిన 2025-26 బ్యాచ్ బి.ఫార్మసీ, డి.ఫార్మసీ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. కళాశాల విద్యను అభ్యసించే సమయంలో విద్యార్థులు పరిణితితో వ్యవహరించాలని సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... కరోనా సమయంలో ఫార్మసిస్టులు అందించిన సేవలు ప్రత్యేకంగా నిలిచాయన్నారు. వన్‌టౌన్ ఎస్‌ఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు భావి జీవితానికి ప్రతి బంధకంగా పరిణమించే దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం అతిథులను శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్టర్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ గోపీనాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

గార్లదిన్నె, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ గ్రామాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడంలో లేదని ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనాథ్‌చౌదరి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పెనకచెర్ల, కొప్పలకొండ, కొత్తపల్లి తదితర గ్రామాల్లో డ్రైనేజీలు లేక ప్రధాన దా రులపైనే మురికి నీరు ప్రవహిస్తోందని తెలిపారు.

కడుపునొప్పి తాళలేక బాలిక ఆత్మహత్య

రామగిరి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పీఆర్ కొట్టాలకు చెందిన మాళవిక(17) అనే బాలిక కడుపు నొప్పితాళలేక మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యా చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన శివయ్య, పెద్దక్కల కుమార్తె మాళవిక కడుపునొప్పితో సోమవారం రాత్రి నుంచి బాధపడుతోందన్నారు. నొప్పి తీవ్రం కావడంతో మంగళవారం ఇంటిలోనే ఉరివేసుకునే ప్రయత్నం చేసింది. వెంటనే కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిందని గ్రామస్థులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

సీపీఐ వేడుకలను జయప్రదం చేయండి

అనంతపురంరూరల్,డిసెంబరు2(ఆంధ్రజ్యోతి):సీపీఐ వంద వసంత వేడుకలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రామకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం రాప్తాడు నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం బైపాస్, బళ్లారి బైపాస్, ఆజాద్ నగర్ ప్రాంతాల్లో విరాళాలు సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిన పార్టీ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటోందన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తొలత గర్జించిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. ఈనెల 11న జిల్లా కేంద్రంలో పార్టీ వంద వసంతాల వేడుకలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, నరేష్, రవీంద్ర, శివ, చలపతి, శ్రీకాంత్, ధనుంజయ, అక్కులన్న, రెడ్డప్ప, గోవిందు, నరసింహులు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను తీర్చిదిద్దుతాం

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రుల సహకారంతోనే క్రీడాకారులను తీర్చిదిద్దుతామని ఉమ్మడి జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అనంత క్రీడాగ్రామంలో క్రికెట్ క్రీడాకారులు, తల్లిదండ్రులు, కోచ్‌లతో జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. క్రీడాకారుల ఎంపికలో, క్రీడల నిర్వహణలో పారదర్శకతకు తల్లిదండ్రులు బాధ్యతతో కీలకంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. జిల్లాలో నాణ్యమైన ఆట, ఆట గాళ్ల తయారీకి తల్లిదండ్రుల సహకారం ఉండాలన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యదర్శి యుగంధర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో కోచ్‌లు ప్రవీణ్, మధునాయక్, ఇనయతుల్లా, తల్లిదండ్రులు వర్ల శంకర్, శ్రీనివాస్, గిరి, శేఖర్, రమేష్, నల్లప్ప, ముత్యాలు, కృష్ణారెడ్డి, వీర, రవి, మధు పాల్గొన్నారు.



జిల్లా కార్యదర్శి యుగంధర్ రెడ్డిని అభినందిస్తున్న క్రీడాకారులు

పొదుపు సొమ్ము స్వాహా



● సభ్యురాలు, యానిమేటర్, బుక్‌కీపర్ కుమ్మక్కు ● పోలీసులకు ఫిర్యాదు

శింగనమల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పొదుపు సంఘం సభ్యులకు సంబంధించిన కంతుల డబ్బులను యానిమేటర్, బుక్‌కీపర్, మరో సభ్యురాలు కలిసి స్వాహా చేశారని బాధిత సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శింగనమల మండలంలోని మహిళా సంఘానికి చెందిన డబ్బులు రూ.9.70 లక్షలు స్వాహా చేశారని సభ్యులు మంగళవారం తెలిపారు. వైసీపీ పాలనలో ఆ సంఘం సభ్యులు రూ. 15 లక్షలు బ్యాంకు ద్వారా రుణం తీసుకున్నారు. సభ్యుల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని రెండు మూడు కంతులు బ్యాంకుకు సక్రమంగా చెల్లించారు. తరువాత సంఘంలోని ఒక సభ్యురాలు, బుక్ కీపర్, యానిమినేటర్, సమాఖ్యలో సిబ్బంది కుమ్మక్కై కంతుల కోసం చెల్లిస్తున్న డబ్బులను బ్యాంకులో చెల్లించకుండా దాదాపు 18 నెలల డబ్బును స్వాహా చేశారని బాధిత మహిళలు తెలిపారు. ఈ మేరకు బ్యాంకులో స్టేట్‌మెంట్ తీసుకోవడంతో విషయం వెలుగు చూసిందన్నారు. రుణానికి సంబంధించిన డబ్బులు రూ. 9.70 లక్షల బకాయి ఉందని బ్యాంకు అధికారులు తెలిపారు. యానిమేటర్, బుక్‌కీపర్, సభ్యురాలు ఒకరి మీద ఒకరు చెప్పుకోవడంతో మహిళ సంఘం సభ్యులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శింగనమలలోని ధనలక్ష్మి మహిళా సంఘంలో 12 మంది సభ్యులు ఉన్నారు. వీరికి మూడు సంవత్సరాల క్రితం బ్యాంకు రుణం రూ. 15 లక్షలు ఇచ్చింది. ప్రతి నెలా మహిళా సంఘం సభ్యురాలు మల్లీశ్వరికి ఇవ్వడంతో నాలుగు ఐదు నెలలు కంతులు చెల్లించారు. తరువాత కంతులు బుక్‌కీపర్, యానిమేటర్, సభ్యురాలు చెల్లించలేదు. శింగనమల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మహిళా సంఘం సభ్యులు తెలిపారు.

స్వాహా చేసిన విషయం వాస్తవమే: ఏపీఎం

శింగనమల ధనలక్ష్మి మహిళా సంఘానికి సంబంధించి 18 నెలల నుంచి బ్యాంకు కంతు చెల్లించలేదని ఏపీఎం ఈశ్వరయ్య తెలిపారు. యానిమేటర్, సీసీని విచారణ చేశామని, 18 నెలలకు చెందిన రూ.9.70 లక్షల స్వాహా విషయం వెలుగు చూసిందని వివరించారు. స్వాహాలో సభ్యురాలు, బుక్‌కీపర్, యానిమేటర్, సిబ్బందికి సంబంధించి పలుమార్లు విచారణ చేశామని అన్నారు. స్వాహా విషయంలో తమ సిబ్బంది అలసత్వం ఉందన్నారు. పోలీసులు విచారణ చేస్తున్నారని, స్వాహా సొమ్మును రికవరీ చేసి మహిళలకు న్యాయం చేస్తామని తెలిపారు.

విచారణ చేస్తున్నాం : ఎస్‌ఐ

శింగనమల ధనలక్ష్మి మహిళా సంఘం సభ్యులకు చెందిన రూ. 9.70 లక్షలు ఒక సభ్యురాలు, బుక్‌కీపర్, యానిమేటర్ స్వాహా చేసినట్లు ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఈ విషయంపై సభ్యురాలు, బుక్‌కీపర్, యానిమేటర్, సిబ్బందిని విచారణ చేస్తున్నామని అన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి మహిళా సంఘం సభ్యులకు న్యాయం చేస్తామని వివరించారు.

నగరంలో పరిశుభ్రత మెరుగుపడాలి: ఎమ్మెల్యే దగ్గుపాటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్

అనంతపురం క్రైం, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): నగరంలోని శానిటేషన్ బాగానే ఉందని, మరింత మెరుగవ్వాల్సి అవసరం ఎంతైనా ఉందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అధికారులకు సూచించారు. మంగళవారం అర్బన్ క్యాంపు కార్యాలయంలో ఆయన కమిషనర్ బాలస్వామి, ఎంహెచ్‌ఓ నరసింహులు, ఇతర అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నగరంలోని పలు ప్రాంతాల్లో శానిటేషన్‌పై వస్తున్న సమస్యలపై ఆరా తీశారు. శానిటేషన్‌పై నిర్లక్ష్యం వద్దని, గత ప్రభుత్వంలో మాదిరే ఉంటాం అంటే కుదరదన్నారు. నూతన శానిటరీ సూపర్‌వైజర్లు బాధ్యత తీసుకుని పనిచేయాలన్నారు. నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ప్రజల నుంచి ఎక్కడా ఫిర్యాదు లేకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళా సాధికారతే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ఇందులో భాగంగా తృప్తి క్యాంటీన్లు, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. మెప్మా అధికారులు వాటిపై దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో సీపీఓ అశోక్‌కుమార్, మెప్మా పీడీ విశ్వజ్యోతి, కొత్త శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు సమస్యలు రానీయకండి

అధికారులతో ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప



మాట్లాడుతున్న కమిషన్ సభ్యులు వెంకటప్ప

అనంతపురం క్రైం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గిరిజన, గురుకుల సంక్షేమ వసతిగృహ విద్యార్థులకు ఏ సమస్య రానివ్వకుండా చూడాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మంగళవారం ఆయన హాస్టళ్ల ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు, వెల్ఫేర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన, గురుకుల హాస్టళ్లలో మౌలిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. హాస్టళ్లలో మెనూ మేరకు భోజనం అందించాలన్నారు. పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు ఏ సమస్య లేకుండా చూడాలన్నారు. గిరిజన, గురుకుల హాస్టళ్లలో ఎక్కడ సమస్య ఉత్పన్నమైనా తన దృష్టికి తేవాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణత పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నగరంలోని అరవిందనగర్, విద్యుత్ నగర్, కమలానగర్, జనశక్తి నగర్ ప్రాంతాల్లో మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి సుడిగాలి పర్యటన చేశారు. మురుగు కాలవల పూడికతీత, మురుగు తొలగింపు, ఇంటింటా చెత్త సేకరణ పనులను పరిశీలించారు. అర్జీదారుల నుంచి ప్రతి ఫిర్యాదును పరిగణలోకి తీసుకుని పారిశుధ్య నిర్వహణ మెరుగుకు కృషి చేస్తామని తెలిపారు. బళ్లారిరోడ్డులో అన్నా క్యాంటీన్ తనిఖీ చేశారు. శానిటరీ ఇన్‌చార్జిలు వెంకటేష్, రామాంజినేయులు, సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమద్ వత్రం

శింగనమల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): శింగనమల చెరువు కట్టపైన వెలసిన సిరి దుర్గాంజయనేస్వామి కొండ మీద మంగళవారం భక్తిశ్రద్ధలతో హనుమద్ వ్రతం నిర్వహించారు. ఉదయం అంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకం చేశారు.

ఉద్యోగాలు సాధించడం గర్వకారణం: వీసీ

అనంతపురం ప్రెస్‌క్లబ్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కోర్ కంపెనీలో ఉద్యోగాలు సాధించడం గర్వకారణంగా ఉందని జేఎన్‌టీయూ వీసీ ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ నియామకాల్లో కంపెనీ ప్రతినిధులు 8 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఒక్కో విద్యార్థికి వార్షిక వేతనంగా రూ. 4.75 లక్షలు ప్రకటించారు. ఈ సందర్భంగా వీసీ సుదర్శనరావు మాట్లాడుతూ... ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు తమ అనుభవాలను జూనియర్లకు వివరించాలన్నారు. విద్యార్థులను వీసీతో పాటు రిజిస్ట్రార్ కృష్ణయ్య, వీసీ ఓఎస్‌డీ దేవన్న, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ పీఆర్ భానుమూర్తి, ఆఫీసర్ కిరణ్మయి, ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వసుంధర, శ్రీనివాసులు అభినందించారు.

టీడీపీ నాయుకుడి మృతికి నివాళి

కనగానపల్లి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కనగానపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఆవుల ముత్యాలప్ప(65) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కనగానపల్లికి వచ్చి ముత్యాలప్ప మృతదేహానికి పూల మాలల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేష్, మాజీ సర్పంచ్ బాలయ్య, నాయకులు చల్లా బాలక్రిష్ణ, నాగభూషణం, పసల వెంకటేష్ ఉన్నారు.

గాయపడిన వృద్ధురాలి మృతి

గార్లదిన్నె, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నాగమ్మ (72) అనే వృద్ధురాలు మంగళవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెద్దవడుగూరు మండలం కండ్లగూడురుకు చెందిన నాగమ్మ.. కుమారుడు కేశవరెడ్డితో కలసి కలసి గత నెల 30న అనంతపురం నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. మండల పరిధిలోని తిమ్మంపేట సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

కానిస్టేబుల్ కుటుంబానికి రూ.4.31 లక్షల సాయం

అనంతపురం క్రైం, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): తోటి ఉద్యోగి మృతిచెందడంతో ఆయన కుటుంబానికి బ్యాచ్‌మేట్లు ఆర్థికసాయం అందించి, భరోసా ఇచ్చారు. ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా మంగళవారం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పని చేసిన సతీష్‌కుమార్ ఇటీవల మరణించారు. దీంతో 2011 బ్యాచ్‌కు చెందిన తోటి ఉద్యోగులు ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని రూ.4.31 లక్షల నగదు పోగుచేశారు. ఆ మొత్తాన్ని ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా మృతుడి భార్య మంజుకు అందించారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడ్‌హక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, గాండ్ల హరినాథ, ఆనంద్ పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపును అడ్డుకున్న స్థానికులు



అధికారులతో మాట్లాడుతున్న స్థానికులు, ఆక్రమణలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): డీసీఎంఎస్ స్థలంలో ఉన్న ఆక్రమణల తొలగింపును స్థానికులు అడ్డు కున్నారు. స్థానిక కమలానగర్‌లో డీసీఎంఎస్‌కు సంబంధించిన స్థలంలో కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు చేశారు. డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టెం వెంకటేశులు, మేనేజర్ విజయభాస్కర్ ఇటీవల నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామిని కలిసి ఆక్రమణలు తొలగించాలని కోరారు. దీంతో కమిషనర్ ఆదేశాల మేరకు ఏఎంసీ ఏసీపీ నీరజాక్షి, టీపీఎస్ మంజుల నేతృత్వంలో కమలానగర్‌లోని డీసీఎంఎస్ స్థలంలోని ఆక్రమణలను తొలగించేందుకు ఎక్స్‌కవేటర్‌తో పనులు ప్రారంభించారు. స్థానికులు అక్కడికి చేరుకుని ఆక్రమణల తొలగింపును అడ్డుకున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో కమిషనర్, తహసీల్దార్‌తో మాట్లాడి తదుపరి ఆక్రమణల తొలగింపు చేపడుతామని టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్కడి నుంచి వెనుతిరిగారు.

ఫీజుల దందాపై ఏఐఎస్‌ఎఫ్ ఆందోళన

అనంతపురం విద్య, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు ముసుగులో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు అధికంగా డబ్బులు వసూలు చేస్తూ దందా సాగిస్తున్నాయని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి మండిపడ్డారు. ఈ అక్రమదందాపై మంగళవారం డీఈఓ కార్యాలయం వద్ద ఏఐఎస్‌ఎఫ్ ఆందోళన చేపట్టింది. ఈ సందర్భంగా కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు పదో తరగతి పరీక్ష ఫీజు రూ.125 కట్టించుకోవాలన్నారు. చాలా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు రూ.500 నుంచి రూ. 750 వరకు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నాయన్నారు. అధిక వసూళ్లపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. డీఈఓను కలిసి అధిక ఫీజు దందాపై ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే విచారణకు ఆదేశించడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు చందు, మంజునాథ్, రాజేష్, కార్తీక్, సుమన్,యశ్వంత్, ఉమేష్, మనోహర్ పాల్గొన్నారు.

ఆహార భద్రత అధికారుల దాడులు

నార్పల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నార్పల మండల కేంద్రంలో ఆహార భద్రతాధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. టీస్టాల్స్, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, డాబా, రెస్టారెంట్లు, హోటళ్లను తనిఖీ చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట ఉన్న ఓ హోటల్‌లో భోజనం నాణ్యతను పరిశీలించారు. నాణ్యత లోపించిన భోజనాన్ని కస్టమర్లకు సరఫరా చేస్తున్న దుకాణాలకు జరిమానా విధించినట్లు తెలిపారు.

ఎరువుల ఖర్చు తగ్గించుకోవాలి

బుక్కరాయసముద్రం/నార్పల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): అరటి సాగులో రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, తగిన మోతాదులో వాడటం ద్వారా పెట్టుబడి భారాన్ని తగ్గించుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి సూచించారు. మండల పరిధిలోని రెడ్డిపల్లిలో అరటి పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అరటి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. అవసరానికి మించి ఫర్టిలైజర్స్ వాడుతూ పెట్టుబడి పెంచుకుంటున్నారని అన్నారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగు విస్తీర్ణం ఉండేలా ప్రణాళిక రుపొందించుకోవాలని తెలిపారు. పంట కోతలను సకాలంలో చేపట్టి మంచి ధరలకు అమ్ముకోవాలన్నారు. ఆలస్యమయితే పంటకు చీడపీడలు సోకే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అరటి రైతులకు బంధన్ అనే ఎగుమతి కంపెనీతో అనుసంధానం చేసినట్లు తెలిపారు. స్థానిక ఆర్బీకే సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు మార్కెట్ ధరలు, సస్యరక్షణ చర్యలపైన అవగాహన కల్పించాలన్నారు. అనంతపురం మార్కెట్‌లో టన్ను ప్రస్తుతం రూ.10,500 ఉందని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ ఏడీ దేవానంద్, అధికారి శైలజ పాల్గొన్నారు.



రెడ్డిపల్లిలో అరటితోటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి

సీఎం సహాయ నిధి.. పేదలకు వరం: ఎమ్మెల్యే



సీఎం సహయనిధి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

శింగనమల/గార్లదిన్నె, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు వరం అని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 12 మంది బాధితులకు రూ.14,15,466 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదల కుటుంబాలకు చెందిన వారు అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా చితికిపోయిన వారిని ఆదుకుంటోందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీసీసీబీ ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి కేశవరెడ్డి, టీడీపీ నాయకులు మారుతీనాయుడు, చంద్రమోహన్, శివరంగారెడ్డి, వెంకటనారాయణ, నాగరాజు, గోవిందు, మధు, నాగేంద్ర, శంకర్, నల్లపరెడ్డి పాల్గొన్నారు.

సర్కిల్ పేరుపై వివాదం



బీకేఎస్‌లో సర్కిల్ బోర్డు ఏర్పాటును అడ్డుకుంటున్న చేపలకాలనీ వాసులు

బుక్కరాయసముద్రం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సర్కిల్ నామకరణం విషయంలో వివాదం తలెత్తింది. ఓ వర్గం వారు బోర్డు ఏర్పాటు చేయడం, తమ అభిప్రాయాన్ని తీసుకోకుండా సర్కిల్‌కు పేరు ఎలా పెడతారని కాలనీవాసులు అడ్డుకోవడంతో మంగళవారం సాయంత్రం కాసేపు వాగ్వాదం జరిగింది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఘర్షణ జరగకుండా సీఐ పుల్లయ్య, శింగనమల సీఐ కౌలట్లయ్య, అనంతపురం రూరల్ సీఐ శేఖర్ అధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అన్నదాత కష్టాలు వర్ణనాతీతం: అనంత



అనంతపురం కలెక్టరేట్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాతల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు సీఎం అయ్యాక 18 నెలల నుంచి ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేదన్నారు. జిల్లాలో గతంలో ఎప్పుడూ లేని విధంగా రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతుల కష్టాలు ఏ ప్రజాప్రతినిధికి పట్టడం లేదని విమర్శించారు. సమావేశంలో వైసీపీ నాయకులు వెన్నెం శివారెడ్డి, జానీ, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య పాల్గొన్నారు.

హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు



శివశ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నఅంజనేయులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్నికైన జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రామ్ కమిటీ కో-ఆర్డినేటర్ కల్యాణం శివ శ్రీనివాస్‌కు పలువురు జనసేన నాయకులు కలిసి మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంజనేయులు శివ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శివ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కూటమి ప్రభుత్వ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ నాయకుల నుంచి ప్రాణహాని

ఎస్పీకి ఫిర్యాదు



డీపీఓ నుంచి బయటకు వస్తున్న బాధితులు

అనంతపురం క్రైం, డిసెంబరు2 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకుల నుంచి తమకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని శ్రీనివాస ఆసుపత్రి భాగస్వాములు ఎస్పీని కోరారు. అడ్వొకేట్ శ్రీలత, శ్రీనివాసరావు, రాఘవేంద్ర మంగళవారం డీపీఓలో ఎస్పీ జగదీష్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సాయినగర్‌లోని శ్రీనివాస ఆస్పత్రిని వైసీపీ నాయకుడు సత్యనారాయణరెడ్డితో కలిసి తాము కొనుగోలు చేశామని తెలిపారు. అందులో తమ వాటా 70 శాతం, ఆయన వాటా 30 శాతం అని తెలిపారు. ఆయన బిల్డింగ్‌లో రెంటల్ పార్ట్‌నర్ అని, దురాశతో ఆసుపత్రిలో భాగం కావాలని వేధిస్తున్నాడని ఆరోపించారు. గత నెల 23న తన అనుచరులతో వచ్చి దాడి చేశాడని, ఈ దాడి వెనుక ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఆయన కుమారుడు భీమిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పూర్వపు పీపీ హరినాథరెడ్డి, సీపీఐ మల్లికార్జున ఉన్నారని ఆరోపించారు. తమపై మరో కుట్ర చేస్తున్నారని, ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించాలని ఎస్పీని కోరామని తెలిపారు.

భాగవత సప్తాహం.. మోక్ష ప్రాప్తికి సోపానం

నార్పల, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి సోపానం అని మాజీ ఎంపీ డాక్టర్ నర్రెడ్డి తులసీరెడ్డి పేర్కొన్నారు. స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ప్రాంగణంలో భాగవత సప్తాహం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామాయణం, మహాభారతం, మహాభాగవం, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతి రూపాలు అన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు బ్రహ్మేంద్ర స్వామి, నరేంద్రనాయుడు, చిన్నబయ్యన్న, నారాయణప్ప పాల్గొన్నారు.

అనంతలక్ష్మిలో ప్రాంగణ నియామకాలు

అనంతపురం ప్రెస్‌క్లబ్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 139 మంది విద్యార్థులు ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో ప్రముఖ మెయిన్‌టెక్(హెచ్‌సీఎల్) బెంగళూరు కంపెనీ ప్రాంగణ నియామకాలు నిర్వహించింది. ఈ నియామకాల్లో 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాత పరీక్ష, బృంద చర్చలు, టెక్నికల్ రౌండ్ల ద్వారా 139 మంది విద్యార్థులను ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపిక చేశారు. విద్యార్థులను కళాశాల ఛైర్మన్ అనంతరాముడు, వైస్ ఛైర్మన్ రమేష్‌నాయుడు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సురేంద్రనాయుడు తదితరులు అభినందించారు.

కార్మికులకు వేతన బకాయిలు ఇప్పించండి

అనంతపురంరూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కార్మికులకు వేతన బకాయిలు ఇప్పించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజనాయుడుని యూనియన్ నాయకులు గోపాల్, శివప్రసాద్ తదితరులు కలిసి వినతి పత్రం అందజేశారు. నెలల తరబడి కార్మికులకు వేతనాలు అందని పరిస్థితి ఉందన్నారు. తక్షణమే బకాయిలు ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మూర్తి, నాగేంద్ర, పెద్దన్న, వెంకటరాముడు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

కసాపురంలో ఇరుముడుల సమర్పణ


గుండం వద్ద పూజలో పాల్గొన్న ఆలయ అధికారులు

గుంతకల్లుటౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): కసాపురం శ్రీ నెట్టి కంటి ఆంజనేయస్వామి దేవాలయంలో తూర్పు రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన గుండంలో హనుమాద్ మాలధారులు మంగళవారం ఇరుముడులు సమర్పించారు. ఇరుముడులలోని టెంకాయలు, నెయ్యి పదార్థాలను గుండంలో వేశారు. ఆలయ అధికారులు భక్తులకు అల్పాహారాన్ని చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిన్నారుల భరత నాట్యా ప్రదర్శన ఆకట్టుకుంది.

ఘనంగా షంషేర్ ఊరేగింపు


షంషేర్ ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

వజ్రకరూరు(ఉరవకొండ), డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): వజ్రకరూరు మండలం చాబాలలో దర్గాహొన్నూరు స్వామి ఉరుసు ఉత్సవాలలో భాగంగా సోమవారం అర్థరాత్రి షంషేర్ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దర్గాలోప్రత్యేక పూజలను చేశారు. అనంతరం కొమ్మే పెద్ద కుల్లాయప్ప ఇంటి నుంచి షంషేర్‌నే దర్గా వరకూ ఊరేగించారు. షంషేర్ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శివలింగప్ప, పెద్దకుల్లాయప్ప, నాగప్ప, చంద్రమౌళి, పక్కీరప్ప పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

గుంతకల్లు టౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక పాతగుంతకల్లులోని ప్రథమ చికిత్స కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఖాదర్ వలిఖాన్, ఉపాధ్యక్షుడిగా నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా హరి, కోశాధికారిగా దాదానూర్, ఆర్గనైజేషన్ కార్యదర్శిగా వినోద్, సహాయ కార్యదర్శిగా అన్వర్ అలీ, ముఖ్యసలహాదారులుగా ఎస్ ఎండీ జాఫర్, మజూర్దీన్, అబ్దుల్ ఘనిని ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ ఇందులో పాల్గొన్నారు.

ఫసల్‌బీమా యోజనపై అవగాహన

పుట్లూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కడవకల్లు, చెర్లోపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకంపై రైతులకు మండల వ్యవసాయాధికారి కాత్యాయిని అవగాహన కల్పించారు. పప్పుశనగ పంటకు ఎకరాకు రూ.450, వేరుశనగకు రూ.480, జొన్న రూ.315, మొక్కజొన్న రూ.525 ప్రకారం ఈనెల 15లోపు చెల్లించాలని, మరిన్ని వివరాలకు రైతుసేవాకేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయదుర్గం రూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 28 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు శుక్రవారంలోగా అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ మహమ్మద్ ఇర్షాద్ మంగళవారం తెలిపారు. ఎస్‌జీటీలకు రూ.10 వేలు, స్కూళ్ల అసిస్టెంట్లకు రూ. 12,500 గౌరవవేతనం ఇస్తారని, మండలంలో తెలుగు 3, ఎస్‌జీటీ ఉర్దూ 3, హిందీ 5, ఎస్‌ఏ తెలుగు 6, ఎస్‌ఏ ఉర్దూ రెండు ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. డిగ్రీ, బీఈడీ, టీటీసీ, పూర్తి చేసి టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు అర్హులని, ఆదివారం కలెక్టర్ ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారని తెలిపారు.

అరటి ధరలు త్వరలో పెరిగే అవకాశం

పుట్లూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): అరటి పంటకు ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతోందని, దీంతో త్వరలో ధరలు బాగా పెరిగే అవకాశముందని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ఉమాదేవి తెలిపారు. మండలంలోని సూరేపల్లి, కడవకల్లు గ్రామాల్లో మంగళవారం పలు తోటలను పరిశీలించిన ఆమె మాట్లాడారు. కంపెనీ ప్రతినిధులు స్వయంగా పొలాల వద్దకు వచ్చి పంటను కొనుగోలు చేస్తున్నారని, కాబట్టి రైతులు నిరుత్సాహం చెందాల్సిన అవసరం లేదన్నారు. రోజురోజుకు అరటి ధరలు పెరుగుతున్నాయని, కోతకు వచ్చిన అరటిని ఎక్కువ రోజులు నిల్వచేయకుండా, తగిన సమయంలోనే సరసమైన ధరలకు విక్రయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరటిసాగులో మెలకువలు తప్పనిసరి

కూడేరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : ప్రతి అరటి రైతు సస్యరక్షణ యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి, నాణ్యమైన అరటి గెలలు పొందవచ్చని, తెగుళ్ల నివారించవచ్చునని ఉద్యానవన శాఖ అధికారి యామిని పేర్కొన్నారు. మంగళవారం కూడేరు మండలం గొట్కూరు, కూడేరు గ్రామాల్లో అరటి పంటను పరిశీలించారు. అరటి మొక్కకు గెల వచ్చిన సమయంలో డెల్టామేత్రిన్ ఒక లీటర్ నీటిలో ఒక ఎంఎల్ మందును కలిపి 80 ఎంఎల్ వరకు ఇంజెక్షన్ వేస్తే గెల ధృడంగా ఉంటుందన్నారు. గెల చివరినున్న మగ పువ్వును తొలగించాలని, హస్తాలను తీసివేయాలని అన్నారు. గెలకు కవర్లు, లేక పాలిథిన్ సంచులను తొడిగించడం వల్ల పంటకు తెగుళ్ల రావని, రసం పీల్చే పురుగులు నుంచి రక్షించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కూడేరు సర్పంచు లలితమ్మ, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో గుత్తి యువకుడి ప్రతిభ


పతకంతో సాయికిరణ్ రెడ్డి

గుత్తి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): గోవాలో ఆదివారం షైఐసీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయిలో దేహధారుడ్య పోటీల్లో పట్టణానికి చెందిన సాయికిరణ్‌రెడ్డి ప్రథమస్థానంలో నిలిచి.. స్వర్ణ పతకం సాధించారు. ఇతను పట్టణానికి చెందిన సాయి ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనారాయణరెడ్డి, సువర్ణ దంపతుల కుమారుడు.

హనుమద్ వ్రతం ప్రారంభం



యల్లనూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిలమకూరు ఆంజనేయస్వామి వ్రతం వేడుకలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ఈ వేడుకలు నిర్వహిస్తారు. మొదటిరోజు స్వామివారికి అభిషేకం, ఆకు పూజ నిర్వహించారు. బుధవారం హోమాది కార్యక్రమాల అనంతరం సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మధ్యాహ్నం అన్న సంతర్పణం, రాతి దూలం పోటీలు, రాత్రి పౌరాణిక నాటకం ఉంటుందన్నారు.

వేరుశనగకు తెగుళ్లు

ఇబ్బందుల్లో రైతులు


తెగులు సోకిన పంట, ఆకులపై ఏర్పడిన మచ్చలు

శెట్టూరు, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలో రబీలో బోరుబావుల కింద సాగుచేసిన వేరుశనగ పంటకు పొగమంచు కారణంగా తిక్కాకు తెగులు, అగ్గి, పచ్చపురుగు తెగుళ్ల సోకాయి. సాగుచేసిన నెల రోజుల్లోనే నాలుగుసార్లు మందులు పిచికారీ చేసినా ప్రయోజనం లేకపోయిందని అన్నదాతలు వాపోతున్నారు. దీనిపై వ్యవసాయాధికారిణి వాసుకీరాణినుు వివరణ కోరగా... వేరుశనగలో మచ్చ తెగుళ్ల నివారణకు కాంటాప్ 2ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అగ్గి తెగులుకు ఒక లీటరు నీటికి ప్రొక్నోపాస్ రెండు ఎంఎల్ మందు కలిపి పిచికారి చేయాలని సూచించారు.

వేళకు బస్సుల్లేవని విద్యార్థుల ధర్నా


ధర్నా చేస్తున్న విద్యార్థులు

బొమ్మనహాళ్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): వేళకు సరిగా ఆర్టీసీ బస్సులు నడపడం లేదని మండలంలోని ఉంతకల్లు క్రాస్ వద్ద కళ్యాణదుర్గం, బళ్లారి రాహదారిపై కళాశాల, హైస్కూల్ విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులతో కలిసి మంగళవారం ధర్నా నిర్వహించారు. ఉదయం, సాయంత్ర సమయాల్లో బస్సులు లేకపోవడంతో విద్యా సంస్థలకు, ఇళ్లకు ఆలస్యంగా వెళ్తున్నామని వాపోయారు. దాదాపు గంట సేపు ధర్నా చేయడంతో ట్రాఫిక్ స్తంభించింది. బస్సులు సమయానికి వచ్చేలా అధికారులతో మాట్లాడతామని పోలీసులు హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ప్రజాసంఘాల నాయకులు నాగవేణి, శివ పాల్గొన్నారు.

వైద్యులు లేక ఇబ్బందులు


తాళం వేసిన వైద్యుడి గది

యాడికి, డిసెంబరు2(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం వైద్యులు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ వైద్యశాలలో మొత్తం ఇద్దరు వైద్యులు ఉండగా.. ఒకరు అనారోగ్యంతో సెలవులో ఉన్నారు. మరొకరు అనంతపురంలో నిర్వహించిన పల్స్ పోలియో శిక్షణకు వెళ్లారు. చికిత్స కోసం వచ్చిన దాదాపు 200 మంది రోగులు నిరాశతో వెనుతిరిగారు.

ఈ ఏఈ మాకొద్దు..

ట్రాన్స్‌కో ఏడీఈకి టీడీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌ల ఫిర్యాదు


ట్రాన్స్‌కో ఏడీఈకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గుంతకల్లు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విద్యుత్ శాఖ రెండో డిస్ట్రిబ్యూషన్ ఏఈ రాఘునాథ్ విధులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, సమస్యలను పట్టించుకోవడం లేదని టీడీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లు వాపోయారు. సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే జయరాం చెప్పినా ఏఈ పట్టించుకోవడం లేదన్నారు. ఈ ఏఈ తమకు వద్దని వారు ఆలూరు రోడ్డులోని ట్రాన్స్‌కో ఏడీఈ కార్యాలయంలో ఏడీఈకి నాగేంద్రకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యలను ఏళ్లుగా నాన్చుతున్నారని, వార్డుల్లో ప్రజలకు తాము సమాధానం చెప్పుకోలేకపోతున్నామని వాపోయారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మి, నాగరత్న, నాగేశ్, మాజీ కౌన్సిలర్లు రంగన్న, మాజీ అహ్మద్ బాషా, నాయకులు ట్యాం కర్ శివశంకర్, హరి, మస్తాన్, సీపీఐ నాయకుడు మహేశ్ పాల్గొన్నారు.

ఏళ్ల సమస్య పరిష్కారం


గ్రామస్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్

బొమ్మనహాళ్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్గాహొన్నూరు గ్రామంలో అనేక సంవత్సరాలు ఉన్న దారి సమస్యను రెవెన్యూ అధికారులు, స్థానిక టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ కేశప్ప పరిష్కరించారు. మంగళవారం బొమ్మనహాళ్ తహసీల్దార్ మునివేలు, ఎస్ఐ నబీరసూల్, వీఆర్వో రామన్న ఆ గ్రామాన్ని సందర్శించారు. గ్రామకఠంలో ఉన్న దారిలో గుడిసెలు వేసుకున్నారు. దీంతో రైతులు పొలాలు వేళ్లేందుకు, మొహరం సమయంలో పీర్లు ఊరేగింపు సమయంలో ఇబ్బందులు వచ్చేవి. దారి గ్రామకంఠంలో ఉందని, గుడిసెలు తొలగించుకోవాలని సూచించారు. దీంతో వారు గుడిసెలను తొలగించేందుకు అంగీకరించడంతో సమస్య పరిష్కామైంది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రఫీ, ఆనంద్, కుమ్మరి వన్నూరప్ప, నాగరాజు, ముక్కన్న పాల్గొన్నారు.

రోడ్డు, పైప్‌లైన్‌కు మరమ్మతులు


గుంతను పూడ్చిన శ్రీనివాసులు

బొమ్మనహాళ్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీనివాస్‌క్యాంప్ వద్ద బళ్లారి, కళ్యాణదుర్గం ప్రధాన రాహదారి పక్కన తాగునీటి పైప్‌లైన్ పగిలి నీరు కొన్ని నెలలుగా వృథా అవుతోంది. ఆ నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో గుంతలు ఏర్పడి వాహనదారులూ తీవ్ర ఇబ్బందులు పడేవారు. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోలేదు. దేవగిరి క్రాస్‌కు చెందిన టీడీపీ నాయకుడు మల్లీడు శ్రీనివాసులు సొంత డబ్బుతో ఆ పైపులైను మంగళవారం మరమ్మతులు చేయించి.. రోడ్డుపై గుంత పూడ్చివేయించారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి


డీటీకి వినతి పత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

ఉరవకొండ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న, వరి, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో పంటలను కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన నిర్వహించిన వారు మాట్లాడారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ప్రైవేట్ వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి ధరలు తగ్గిస్తున్నారన్నారు. దీంతో పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారన్నారు. రైతులు పంటను ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకున్న తర్వాత కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. అనంతరం డీటీ భోగన్న గౌడ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. రైతు సంఘం నాయకులు మధుసూదన్, జ్ఞానమూర్తి, శీనప్ప, సూర్యనారాయణ, కౌలు రైతు సంఘం నాయకులు రంగారెడ్డి, వెంకటేష్, సుంకన్న పాల్గొన్నారు.

పంట రుణాల కోసం ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న కౌలు రైతులు

ఉరవకొండ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగారెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఏడీఏ కార్యాలయం వద్ద మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు ధర్నా చేశారు. కౌలు చెల్లిస్తున్న రైతుల పేరున ఈక్రాప్ నమోదు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఏఓ రామకృష్ణకు వినతి పత్రాన్ని అంజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు సురేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

కమిటీల పేరుతో వైసీపీ డ్రామాలు


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

విడపనకల్లు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని జనార్ధనపల్లి గ్రామంలో వైసీపీ గ్రామ కమిటీ పేరుతో ఆ పార్టీ నాయకులు డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ నాయకులు మండిపడ్డారు. జనార్ధనపల్లి గ్రామ టీడీపీ నాయకులు వెంకటరాముడు, మహేంద్ర, అనీల్, సురేంద్రబాబు, రాజశేఖర్, భార్గవరాముడు, నెట్టెప్ప, వెంకటేశులు, వెంకటలక్ష్మి, సూర్యప్రతాప్ మంగళవారం మీడియాతో మాట్లాడారు. గ్రామంలోని వైసీపీ నాయకులు ఆ పార్టీ గ్రామ కమిటీని ఆదివారం ప్రకటించారని, అందులో తాము ఉన్నట్లు కొన్ని పత్రికల్లో ప్రచురించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తామంతా టీడీపీ కార్యకర్తలమని, అది వైసీపీ ఫేక్ కమిటీ అని ధ్వజమెత్తారు. ఇలా తప్పుడు కమిటిని ప్రకటించి టీడీపీకి చెడ్డ పేరు వచ్చేలా చేస్తున్నారని, ఇలా మరోసారి తమపేర్లను ప్రకటిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనార్ధననాయుడు, నూతేటి రామక్రిష్ణ, కావేటి నాయుడు, పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై ఆందోళన


ఆందోళన చేస్తున్న పింఛన్‌దారులు

వజ్రకరూరు (ఉరవకొండ), డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): వజ్రకరూరు మండలంలోని వెంకటాంపల్లి సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని గ్రామస్థులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ సచివాలయంలో మొత్తం ఎనిమిది మంది సిబ్బంది ఉండగా.. కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారని, మిగిలిన వారు గ్రామాల్లో పింఛన్ల పంపిణీ పేరుతో విధులకు డుమ్మా కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సిబ్బంది తమ గ్రామాలకు రాలేదని, తాము ఇక్కడికి వస్తే ఇక్కడ కూడా లేరని వాపోయారు. దీనిపై కార్యదర్శి మురళిని వివరణ కోరగా.. సిబ్బంది విధులకు వచ్చారని, ఒకరు మాత్రమే పింఛన్ల పంపిణీకి వెళ్లారని తెలిపారు.

రేపు కంటి వైద్య శిబిరం

బెళుగుప్ప, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో గురువారం బెంగళూరు శంకర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి సిబ్బంది శివశంకర్ మంగళవారం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆధార్, ఓటరు, బియ్యం కార్డు జిరాక్స్ కాపీలతో పాటు రెండు పాస్ ఫొటోలతో రావాలని సూచించారు.

వైభవంగా బృందావన ప్రతిష్ఠ

కళ్యాణదుర్గం, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని దొడగట్ట రోడ్డులో నూతనంగా నిర్మించిన రాఘవేంద్రస్వామి మఠంలో మూల వృత్తిక, బృందావన ప్రతిష్ఠ కార్యక్రమాలను మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. రాత్రి నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆలయ పీఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామిని ఊరేగింపుగా మఠం వద్దకు తీసుకెళ్లారు. బుధవారం పెద్దఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమాలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.


అలంకరణలో బృందావనం, నృత్యంచేస్తున్న చిన్నారులు, పీఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామిని ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు

క్రైం న్యూస్..

వీధికుక్కల దాడిలో 40 గొర్రెపిల్లల మృతి


గొర్రెపిల్లల కళేబరాలు

కళ్యాణదుర్గం, డిసెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటాంపల్లిలో నారాయణ స్వామికి చెందిన 40 గొర్రె పిల్లలపై వీధి కుక్కలు మంగళవారం దాడి చేయడంతో అవి చనిపోయాయి. గ్రామ సమీపంలోని స్థలంలో చుట్టూ కంచె వేసి.. అందులో గొర్రెల మందను ఉంచేవాడు. ఎప్పటిలాగే గొర్రె పిల్లలను అందులో ఉంచి .. సోమవారం రాత్రి ఇంటికి వెళ్లాడు. అర్ధరాత్రి వీధికుక్కలు దాడి చేయడంతో 40 గొర్రెపిల్లలు మరణించాయి. దీంతో తనకు దాదాపు రూ. రెండు లక్షల మేర నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు.

కర్ణాటక మద్యం పట్టివేత

రాయదుర్గంరూరల్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి):మండలంలోని వేపచెర్లకు చెందిన ఓ వ్యక్తి 126 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను బైక్‌లో తరలిస్తుండగా మంగళవారం అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మద్యాన్ని, బైక్‌ను సీజ్ చేసి.. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్ తెలిపారు.
● పెద్దపప్పూరు : నరసాపురంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేశామని, అతని వద్ద ఉన్న 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని.. కేసు నమోదు చేశామని ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

రైతులకు టోకరా

పెద్దవడుగూరు, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన నవీన్ అతితక్కువ ధరకే వ్యవసాయ పరికరాలను అందిస్తానని మొలకతాళ్ల గ్రామానికి చెందిన రామాంజనేయులు, మరికొంతమంది రైతులను మోసం చేశాడు. నవీన్ వ్యవసాయ పరపతి సంఘంలో పనిచేస్తున్నాడు. అతి తక్కువ ధరకే ఆధునిక యాంత్రిక పనిముట్లు ఇస్తానని ముగ్గురు రైతుల నుంచి రూ.60వేలు చొప్పున మొత్తం రూ.1.80 లక్షలను వసూలు చేశాడు. నెలలు గడుస్తున్నా పరికరాలు ఇవ్వకపోవడంతో ఆ రైతులు మంగళవారం పోలీసులకు మంగళవారం ఫిర్యాదుచేశారు. నవీన్ కల్యాణదుర్గం, గుంతకల్లు తదితర మండలాల్లోని రైతులనూ ఇలాగే మోసం చేసినట్లు సమాచారం.

రేషన్‌షాపు సీజ్

తాడిపత్రి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలో రేషన్‌షాపులో రెవెన్యూ అధికారులు పరిశీలించారు. బియ్యం 240 కేజీలు, రాగులు 230 కేజీలు, జొన్నలు 5 కేజీలు వ్యత్యాసం ఉండటంతో ఆ షాపును తాత్కాలికంగా సీజ్ చేసినట్లు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి రమేష్, సివిల్‌సప్లై అధికారి మల్లేష్ తెలిపారు. వీఆర్వోతో పంచనామా చేసి డీలర్‌పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డు పనుల పరిశీలన


రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి

ఉరవకొండ, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక కణేకల్లు క్రాస్ నుంచి గుంతకల్లు రోడ్డు వరకూ నాబార్డు నిధులు రూ.3కోట్లతో చేపట్టిన రోడ్డు పనులను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం పరిశీలించారు. మంత్రి వెంట ఆర్‌అండ్‌బీ జేఈ నాగభూషణం, సూపర్‌వైజర్ సుంకన్న ఉన్నారు.
● ప్రజాదర్బార్: పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

క్రీడాకారులకు ఈ బైక్ అందజేత


ఈ బైక్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే

గుంతకల్లుటౌన్, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న అక్కాచెల్లెళ్లు అమూల్య, నందిని రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో సత్తాచాటిన విషయం తెల్సిందే. వారిని మాజీ ఎమ్మెల్యే మధుసూధన్ గుప్త గుత్తిలోని ఆయన స్వగృహంలో మంగళవారం అభినందించారు. రూ. 60వేలు విలువైన ఎలక్ట్రికల్ బైక్‌ను బహుమతిగా అందజేశారు.

పంచాయతీని విభజించండి


ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

కుందుర్పి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఎనుములదొడ్డి పంచాయతీని రెండు లేదా మూడు పంచాయతీలుగా విభజించాలని పలు గ్రామాలకు చెందిన వారు ఎంపీడీవో లక్ష్మీశంకర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. రుద్రంపల్లి గ్రామ జనాభా 2011, పాటిరి 2183, గురువేపల్లి 424, ఎస్ మల్లాపురం 612 మంది ఉన్నారని, మేజర్ పంచాయతీ కావడంతో జనాభాను దృష్ట్యా పంచాయతీలుగా విభజించాలని కోరారు. కార్యక్రమంలో గంగన్న, రామాంజినేయులు ఎంపీటీసీ మల్లికార్జున గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా సచిన్‌రహర్



తాడిపత్రి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా సచిన్‌రహర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అసిస్టెంట్ కలెక్టర్ అయిన ఈయన శిక్షణలో భాగంగా ఇక్కడ వచ్చే నెల నాలుగో తేదీ వరకు విధులు నిర్వహిస్తారు.

పెంచలయ్య హంతకులను శిక్షించాలి

గుత్తి, డిసెంబరు 2(ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లాలో సీపీఎం నాయకుడు పెంచలయ్యను హత్య చేసిన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలో గాంధీ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. పెంచలయ్య కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో సీపీఎం మండల కార్యదర్శి నిర్మల, నాయకులు రేణుకా, మల్లికార్జున, నవీన్, నాగరత్నమ్మ పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు